
**Exams Trainer**
www.examstrainer.in




# సెప్టెంబర్ -2023
# కరెంట్ అఫైర్స్
# E-magazine
# (PDF)



**అంశాలు**

- ★ చంద్రయాన్ – 3 (కవర్ స్టోరీ)
- ★ జాతీయాంశాలు
- ★ అంతర్జాతీయాంశాలు
- ★ తెలంగాణ
- ★ ఆంధ్రప్రదేశ్
- ★ అవార్డ్స్
- ★ క్రీడలు
- ★ ముఖ్యమైన రోజులు
- ★ వార్తల్లోని వ్యక్తులు
- ★ కరెంట్ అఫైర్స్ బిట్స్



## అతి త్వరలో
## ఆన్‌లైన్ ఎగ్జామ్స్
## ప్రారంభం

డైలీ కరెంట్ అఫైర్స్ Exams Trainer సైట్ లో చూడండి

**www.examstrainer.in**

**Exams Trainer**
www.examstrainer.in

Exam Trainer is a well known name in the Competitive Exam Field in both Telugu States Telangana and Andhra Pradesh.

# ముందుమాట

సివిల్ సర్వీసెస్ నుంచి గ్రామ స్థాయి VRO ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షల వరకూ.. ప్రతి పోటీ పరీక్షలో తప్పనిసరిగా ఉండే విభాగం.. 'కరెంట్ అఫైర్స్'. ప్రశ్న పత్రంలో 20 నుంచి 25 ప్రశ్నలు నేరుగా కరెంట్ అఫైర్స్ నుంచే అడుగుతారు. జనరల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి మిగతా ప్రశ్నల్లోనూ చాలావరకు.. కరెంట్ అఫైర్స్ తో కనెక్ట్ అయినవే ఉంటాయి. అందుకే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు సులభతరం చేయాలనే ఉద్దేశ్యంతో ఎగ్జామ్స్ ట్రైనర్ (Exams Trainer) ప్రతి నెల ఉచితంగా PDF అందిస్తుంది. ఇందులో ఏ అంశం మిస్ అవ్వకుండా ప్రతిదీ పొందుపరచబడింది. కరెంట్ అఫైర్స్ కాకుండా స్టాటిక్ జనరల్ నాలెడ్జ్ అంశాలను కూడా ప్రస్తుతం RRB NTPC, SI & కానిస్టేబుల్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడు అర్థమెటిక్ & రీజనింగ్ , ప్యూర్ మ్యాథ్స్ ఫ్రీ వీడియో క్లాసులు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం.

www.examstrainer.in లో ప్రతిరోజు కరెంట్ అఫైర్స్ తోపాటు ఆన్‌లైన్‌టెస్ట్ సిరీస్, లేటెస్ట్ జాబ్స్ నోటిఫికెషన్స్, అన్ని పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ అందించబడును.

www.examstrainer.in లో అతి త్వరలో APPSC, TSPSC (గ్రూప్స్ ఎగ్జామ్స్), SI-Constable, RRB, Banking, DSC, TET, CTET, SSC తదితర పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆన్‌లైన్ టెస్ట్ సిరీస్ ను అందుబాటులోకి తేనుంది అలాగే ఆండ్రాయిడ్ మొబైల్ అప్లికేషన్ కూడా రానుంది.

మేము ఇచ్చే కరెంట్ అఫైర్స్ , ఆన్‌లైన్‌టెస్ట్ సిరీస్, లేటెస్ట్ జాబ్స్ నోటిఫికెషన్స్, అన్ని పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ ను పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న మీ యొక్క స్నేహితులకు మరియు బందువులకు షేర్ చేయగలరని మా యొక్క అభ్యర్థన.

ఆన్లైన్ ఎగ్జామ్స్ మరియు డైలీ కరెంట్ అఫైర్స్ కొరకు క్లిక్ చేయండి
www.examstrainer.in


మీ
**ఎగ్జామ్స్ ట్రైనర్**
www.examstrainer.in
+91 6302177232

# విషయ సూచిక


| | విషయం | | పేజీ నెంబర్ |
|---|---|---|---|
| ❖ | చంద్రయాన్ -3 (కవర్ స్టోరీ) | - | 3 |
| ❖ | అంతర్జాతీయం | - | 8 |
| ❖ | జాతీయం | - | 13 |
| ❖ | ముఖ్యమైన రోజులు | - | 21 |
| ❖ | వార్తల్లోని వ్యక్తులు | - | 25 |
| ❖ | అవార్డులు | - | 28 |
| ❖ | క్రీడలు | - | 31 |
| ❖ | తెలంగాణ | - | 33 |
| ❖ | ఆంధ్రప్రదేశ్ | - | 35 |
| ❖ | కరెంట్ అఫైర్స్ బిట్స్ | - | 36 |

# చంద్రయాన్-3

చందమామ రావే అని పిలిచే రోజులు పోయాయ్. చందమామ మేమే వస్తున్నాం అనే రోజులు వచ్చాయ్. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మకంగా జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్-3 వ్యోమనౌక 41 రోజుల పాటు సుదీర్ఘ ప్రయాణం చేసి భూమి నుంచి 3,84,400 కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ ద్వారా.. అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. మిషన్ విక్రమ్ ల్యాండర్ కఠిన పరిస్థితులను దాటుకొని సురక్షితంగా జాబిల్లిని ముద్దాడింది. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్.. దేశ సాంకేతికత పురోగతిని అంతరిక్ష యవనికపై రెపరెపలాడించింది. జూలై 14 మధ్యాహ్నం 2:35 నిమిషాలకు శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన స్పేస్ క్రాఫ్ట్ ఆగష్టు 23న సాయంత్రం 6.04 గంటలకు చంద్రుడి దక్షిణ ధృవంపై 70 డిగ్రీల అక్షాంశం వద్ద సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ సైన్స్ రంగంలో సహకారం కోసం భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. 1969 లో సైకిల్ మీద మొదలైన భారత అంతరిక్ష శోధన ప్రయాణం.. నేడు చంద్రుడిని మొత్తానికి చేరింది. 'చంద్రయాన్-3' ద్వారా భారత కీర్తిని ఇస్రో విశ్వవ్యాప్తం చేసింది.




ఓటమి విజయానికి సోపానం ఇదే సూత్రాన్ని ఇస్రో ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగానికి అన్వయించింది. నాలుగేళ్ల కిందట చేపట్టిన చంద్రయాన్-2 వైఫల్యం నుంచి పాఠాలను నేర్చుకుని.. సరికొత్త చరిత్ర సృష్టించింది . చంద్రయాన్-2 ఆఖరి క్షణాల్లో ఎదురైన అనూహ్య సవాళ్లను అధిగమిస్తూ.. చంద్రుడిపై ప్రయోగాల్లో ప్రపంచానికి ఇప్పటిదాకా అందని అరుదైన ఘనతను సాధించింది. ఇస్రో చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రయోగం ఇది. భారతదేశం యొక్క మూడవ చంద్ర మిషన్, చంద్రయాన్ - 3 ఆగష్టు 23, 2023న చంద్రుని యొక్క దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్‌ను విజయవంతంగా సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. దీనితో, భారతదేశం చంద్రుని దక్షిణ ధృవం మీద అడుగుపెట్టిన మొదటి దేశంగా మరియు భూమి యొక్క ఏకైక సహజ ఉపగ్రహంపై విజయవంతంగా ల్యాండ్ అయిన నాల్గవ (రష్యా, యుఎస్ మరియు చైనా తర్వాత) దేశంగా నిలిచింది.

చంద్రుడి వద్దకు పంపే ప్రాజెక్టులు అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఇప్పటివరకు 12 దేశాలు 141 సార్లు యత్నిస్తే.. కేవలం 69 సార్లు మాత్రమే విజయం సాధించాయి. అమెరికానే 15 వైఫల్యాలను మూటగట్టుకొంది. ఇక ఇస్రో చేపట్టిన మూడింటిలో.. రెండు విజయాలు, ఒక వైఫల్యం ఉంది. ల్యాండర్ మాడ్యూల్ సాఫ్ట్ ల్యాండింగ్ కావటం వల్ల.. అంతరిక్షరంగంలో ఆస్ట్రేలియా, జపాన్, ఇజ్రాయెల్ తదితర అభివృద్ధి చెందిన దేశాలకు సాధ్యం కాని ఘనతను భారత్ సాధించింది. ఎందుకంటే అత్యంత సుదూరంలోని అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్లు ఏర్పాటు చేసుకోవడం, అందులోని వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేసేటట్లు చూడటం పెద్ద సవాల్. విజయవంతంగా హార్డ్ ల్యాండింగ్ మిషన్ చంద్రయాన్-1 జాబిల్లిపై నీటిజాడను గుర్తించింది.

**అసలేంటీ చంద్రయాన్?**

గతంలో చంద్రయాన్-1, చంద్రయాన్-2 పేరుతో ప్రయోగాలు జరిగాయి. చంద్రుడిపై ఉన్న నీటి గుట్టును విప్పడం, వాతావరణాన్ని తెలుసుకోవడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ ప్రయోగాల్లో మనుషులు ఎవరూ చంద్రుడిపైకి వెళ్లరు. కేవలం మెషీన్లు మాత్రమే వెళ్తాయి.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గతంలో చంద్రునిపైకి చంద్రయాన్-1 మరియు చంద్రయాన్ 2 అనే రెండు

మిషన్లను చేపట్టింది. చంద్రయాన్-1 2008లో ప్రయోగించబడింది మరియు దానికి సంబంధించిన కమ్యూనికేషన్లు కోల్పోయిన తర్వాత 2009 వరకు కొనసాగింది. మిషన్, ఇతర విషయాలతోపాటు, చంద్రుని ఉపరితలంపై క్రాష్ ల్యాండింగ్‌ను పరీక్షించింది. 2019లో ప్రయోగించిన చంద్రయాన్-2 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నించి విఫలమైంది. మూడవ మిషన్, చంద్రయాన్-3 రెండవ మిషన్ నుండి నేర్చుకున్న లోపాలు మరియు పాఠాలను పరిగణనలోకి తీసుకుంది మరియు విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్‌ను సాధించింది.

**చంద్రయాన్-1**

2008 అక్టోబర్ 22న పీఎస్ఎల్వీ-XL రాకెట్ ద్వారా చంద్రయాన్-1ను ప్రయోగించారు. ఇందులో ఇంపాక్టర్ ప్రోబ్లో ఒక ఆర్బిటర్ను చంద్రుడి కక్ష్యలోకి పంపించారు. ఈ ప్రయోగం ద్వారా చంద్రుడిపై నీరు ఉన్నట్లు ఇస్రో గుర్తించింది. దీంతో పాటు చంద్రుని మ్యాపింగ్, వాతావరణం వంటి సమాచారాన్ని చంద్రయాన్-1 సేకరించింది.

**చంద్రయాన్-2**

2019 జూలై 22 ప్రయోగించారు. ఇందులో ఆర్బిటర్ (చంద్రుడి కక్ష్యలో తిరుగుతూ సమాచారం ఇస్తుంది), ల్యాండర్ (రోవర్ని చంద్రుడిపై దించే యంత్రం), రోవర్ (చంద్రుడిపై అటుఇటూ తిరిగేది)ని పంపించారు. ఈ ప్రయోగంలో సాఫ్ట్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. అది జరిగుంటే అప్పుడే ప్రయోగం సక్సెస్ అయ్యేది. అయినా 95% విజయం సాధించామని ఇస్రో ప్రకటించింది.

**చంద్రయాన్-3**

దీన్ని 2023 జూలై 14న LVM3 M4 వాహక నౌక ద్వారా ప్రయోగించారు. చంద్రయాన్-2లో సాధించలేకపోయినా సాఫ్ట్ ల్యాండ్ సాధించడమే దీని లక్ష్యం. ఇందులో ఆర్బిటర్ మినహాయించి ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్ ఉన్నాయి. ల్యాండర్, రోవర్ లను 100 కి.మీ చంద్రుని కక్ష్య వరకు తీసుకువెళ్లేదే ప్రొపల్షన్ మాడ్యూల్.

**సాఫ్ట్ ల్యాండింగ్ అంటే**

సాఫ్ట్ ల్యాండింగ్ అంటే ముందుగానే నిర్ణయించిన స్థలంలో ప్రణాళిక ప్రకారం ల్యాండర్ దిగడం అన్నమాట. ఈ మిషన్ విజయవంతం కావటం వల్ల.. ఇతర దేశాలకు సంబంధించిన ప్రాజెక్టులు కూడా లభిస్తాయి. వాస్తవానికి చంద్రయాన్-3 సురక్షితంగా నియంత్రిత విధానంలో ఉపరితలంపై దిగటం ద్వారా.. సోవియట్, అమెరికా, చైనా తర్వాత ఈ టెక్నాలజీతో సత్తాచాటిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

చంద్రుడిపై అధ్యయనానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మొత్తం రూ.613 కోట్లు ఖర్చుచేశారు. ఇస్రో చరిత్రలోనే అత్యంత క్లిష్టమైన, భారీ ప్రయోగం ఇది. చంద్రయాన్-3 మిషన్ కోసం శ్రమించిన ఇస్రోకు చెందిన 17 వేల మందికిపైగా సిబ్బంది సహా 140 కోట్ల మంది భారతీయులు ఈ ప్రయోగం సక్సెస్ కోసం ఊపిరి బిగబట్టి, నరాలు తెగే ఉత్కంఠతో ఎదురుచూసారు. ఇప్పటి వరకూ అమెరికా , రష్యా, చైనాలు మాత్రమే చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేశాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రూపకల్పనలో ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ , ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త వీరముత్తువేల్ , విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ చీఫ్ ఉన్నికృష్ణన్ నాయర్‌లు కీలకంగా వ్యవహరించారు. వీరితో పాటు శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ డైరెక్టర్ రాజారంజన్, బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం శంకరన్, చంద్రయాన్-3 ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్, అసోం శాస్త్రవేత్త చాయాన్ దత్‌లు కూడా చంద్రయాన్-3 ప్రాజెక్ట్‌లో తమ వంతు బాధ్యతలను నిర్వహించారు.

15మినిట్స్ టెర్రర్

ప్రయోగం మొత్తంలో ఓ 15 నిమిషాలు మాత్రం ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశం మొత్తం ఉత్కంఠతో మునివేళ్లపై నిల్చొని చూడాల్సి వచ్చింది. అదే '15 మినిట్స్ ఆఫ్ టెర్రర్'. ఈ ప్రయోగం సక్సెస్ కావాలంటే చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అయ్యే చివరి 15 నిమిషాలు చాలా క్లిష్టం, కీలకం. అందుకే దాన్ని '15 మినిట్స్ ఆఫ్ టెర్రర్' అని అంటారు. చంద్రుడిపై దిగేందుకు సరైన ప్రదేశాన్ని ఎంచుకోవడంలో కీలక నిర్ణయం తీసుకోవాల్సింది ల్యాండరే. దానికి ఇస్రో ముందే సెట్ చేసిన అల్గారిథం సహకరిస్తుంది.

**చంద్రయాన్-3 ప్రధాన లక్ష్యాలు:**

1. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ 2. చంద్రుడిపై రోవర్(ప్రజ్ఞాన్) సంచరించడం

3. ల్యాండర్(విక్రం), రోవర్ చంద్రుడి ఉపరితలంపై సంచరిస్తూ.. పరిశోధనలు చేయడం

నాసా చంద్రుడి మీద నీటి జాడలు కనిపెట్టేందుకు నాలుగున్నర దశాబ్దాలుగాపైగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. కానీ చంద్రుడి మీద నీరు ఉందన్న సంగతి చంద్రయాన్-1 మిషన్ ద్వారానే కనిపెట్టగలిగింది. చంద్రయాన్ -1 ఆర్బిటర్లో అమర్చిన మూన్ మైనరాలజీ మ్యాపర్ అనే పరికరం... పంపిన డేటాను విశ్లేషించిన నాసా చంద్రుడి మీద నీటి జాడలు ఉన్నాయని కనిపెట్టగలిగింది. అప్పటి వరకూ నాసా చేసిన ప్రయోగాల్లో ఎక్కడా కూడా చంద్రుడిపై నీటి జాడలు స్పష్టంగా గుర్తించేలా ఫలితాలు రాలేదు. 2009 సెప్టెంబర్ 24న నాసా ప్రచురించిన సైన్స్ జర్నల్‌లో చంద్రయాన్ ఆర్బిటర్‌లో అమర్చిన మూన్ మైనరాలజీ మ్యాపర్ నీటి జాడల్ని కనుగొన్నట్లు ప్రకటించింది.

చంద్రుడి గురుత్వాకర్షణ కక్ష్యలో ప్రవేశించడాన్ని లూనార్ ఆర్బిట్ ఇన్‌సర్షన్ అంటారు. అదే అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశించడాన్ని ఏరియో సెంట్రిక్ ఇన్సెర్షన్ అంటారు. ఇది అనుకున్నంత సులువైన దశ కాదు. అమెరికా, రష్యాలు తొలినాళ్లలో 14 సార్లు ఈ దశలోనే విఫలమయ్యాయి. 15వ సారి మాత్రమే విజయం సాధించాయి. కానీ ఇస్రో మాత్రం తొలి ప్రయత్నంలోనే చంద్రయాన్-1 ప్రయోగంలో ఈ దశను విజయవంతంగా అధిగమించింది.

**చంద్రయాన్ 3 ప్రయాణం సాగిందిలా..**

1. జూలై 14న LVM3 M4 ద్వారా చంద్రయాన్ -3 లాంచ్
2. ఆగస్టు 1న ట్రాన్సులర్ ఆర్బిట్లో కి స్పేస్ క్రాఫ్ట్ ప్రవేశం
3. ఆగస్టు 5న చంద్రయాన్-3 చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశం
4. ఆగస్టు 6, 9, 14, 16 తేదీల్లో కక్ష్యలు తగ్గింపు
5. ఆగస్టు 17 - - ల్యాండర్ మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయింది
6. ఆగస్టు 18న తొలి ప్రక్రియగా వేగం తగ్గింపు
7. ఆగస్టు 20న రెండోసారి వేగం తగ్గింపు
8. ఆగస్టు 21న చంద్రయాన్-2 ఆర్బిటర్ తో టూవే కమ్యూనికేషన్ సాధించిన చంద్రయాన్-3
9. ఆగస్టు 23 సాయంత్రం 06.04 గంటలకు సురక్షితంగా చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్

**ఈ సక్సెస్ తో ఏం లాభం?**

చంద్రుడి మీద అడుగుపెట్టాలని ప్రపంచంలోని చాలా దేశాలు కనీసం ప్రయత్నించే స్థాయిలో కూడా లేవు. కానీ, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఇండియా ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ రాకెట్లను స్పేస్ లోకి పంపిస్తోంది. రష్యా, చైనా, అమెరికాలతో పోల్చితే మన దేశం చాలా దశాబ్దాలు ఆలస్యంగా రాకెట్ల ప్రయోగాలు మొదలుపెట్టింది. కానీ, ఆ దేశాలతో పోల్చితే చాలా తక్కువ ఖర్చుతో ప్రయోగాలు చేయడం విశేషం. ఇప్పటి వరకు రాకెట్లను ప్రయోగించాలంటే ప్రపంచంలోని అనేక దేశాలు నాసా వైపు చూడాల్సిన పరిస్థితి ఉంది. కానీ, భారత్ ఇప్పుడు చేసే ప్రయోగాలన్నీ సక్సెస్ అవుతూ పోతే.. ప్రపంచ దేశాలన్నీ మనల్నే ఆశ్రయిస్తాయి. నాసాతో పోల్చితే మన దగ్గర ప్రయోగాలకు ఖర్చు కూడా తక్కువ. అందుకే, ఇకపై ప్రపంచ దేశాలన్నీ తమ అంతరిక్ష ప్రయోగాల కోసం ఇస్రోను ఆశ్రయించే అవకాశాలున్నాయి. మన ఇస్రోలో పెట్టుబడులు కూడా పెరుగుతాయి. ఫలితంగా భవిష్యత్తులో రెట్టింపు బడ్జెట్ రాకెట్ ప్రయోగాలు చేసేందుకు వీలుంటుంది.

సౌత్ పోల్లో మొట్టమొదటిగా అడుగుపెట్టిన దేశం మాత్రం ఇండియానే. ఇప్పటి వరకు రష్యా, అమెరికా, చైనా దేశాలు ఎన్నోసార్లు చంద్రుడి మీదకు వెళ్లినప్పటికీ దక్షిణ ధ్రువంపై దేశమూ దిగలేదు. నిజానికి మన దేశపు జెండా ఇప్పుడు కాదు.. 2008లోనే చంద్రయాన్-1 ప్రయోగంలో భాగంగా చంద్రుడిపైకి చేరింది. ఇంతకీ మన ఇండియా దక్షిణ ధ్రువంలోనే ఎందుకు చంద్రయాన్ని ప్రయోగించిందో తెలుసా? చంద్రుడి మీద దక్షిణ ధ్రువంలో సూర్యరశ్మి తక్కువగా ఉంటుంది. అక్కడ ఉన్నమంచు నీరుగా మారుతుంది. భవిష్యత్తులో అక్కడ మనుషులు నివసించేందుకు ఈ నీరు ఉపయోగపడుతుంది.

ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ -3 నుంచి చంద్రుడిపై దిగిన రోవర్.. చంద్రుడి ఉపరితలంపై కదులుతూ.. అక్కడి ఫొటోలు తీసి ఇస్రోకి పిస్తుంది. అది అలా 14రోజుల పాటు పని చేస్తుంది. ఈ సమయంలో ఇస్రో.. తనకు కావాల్సిన


సమాచారం మొత్తం పొందుతుంది. ఇక ఈ ప్రాజెక్ట్ తర్వాత.. ఈసారి ఏకంగా మనుషులను స్పేస్ లోకి పంపించాలని ఇస్రో ప్లాన్ చేస్తోంది. దానికి గగన్యాన్ పేరుతో ప్రయోగాలు చేస్తోంది. మనుషలను 400 కిలోమీటర్ల ఎత్తులోకి తీసుకెళ్లి అక్కడ 3 రోజుల పాటు ఉంచుతారు. ఆ తర్వాత వాళ్లను భూమిపైకి తీసుకొస్తారు. ఇది ఇప్పటికే ప్రయోగదశలో ఉంది. 2024 ఇది పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది.

1969 నవంబర్ 14న అపోలో 12 రాకెట్ ద్వారా మరో ముగ్గురు వ్యోమగాముల్ని చంద్రుడి మీదకు పంపింది. అలా 1972 డిసెంబర్ 7న అపోలో 17 చివరిసారిగా ముగ్గురు వ్యోమగాముల్ని పంపింది. ఇలా మూడేళ్ల వ్యవధిలో నాసా 12 మంది వ్యోమగాముల్ని చంద్రుడి మీదకు పంపింది. ఆ తర్వాత చంద్రుడి మీదకు మనుషుల్ని పంపే ప్రయోగాలను నిలిపేసింది. ఈ విజయాలతో పాటు ఎన్నో వైఫల్యాలను కూడా నాసా చవిచూసింది. 1967 ఫిబ్రవరి 21న నాసా అపోలో 1 ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. కానీ రిహార్సల్ టెస్టింగ్ టైంలో క్యాబిన్‌లో మంటలు రేగడంతో...రాకెట్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యోమగాములతో పాటు 27 మంది సిబ్బంది మరణించారు. ఇలా ఎన్నో విఫలయత్నాల తర్వాత... నాసా విజయవంతంగా చంద్రుడి మీద కాలు మోపింది.

**ఇస్రోపై నాసా ఆసక్తి**

నాసా సైతం త్వరలో ఇస్రోతో కలిసి పనిచేసేందుకు సిద్ధమైంది. రూ.470 కోట్లతో ఇస్రో, నాసా భాగస్వామ్యంతో నిసార్ శాటిలైట్ ప్రయోగం జరుగనుంది. ఈ రెండు స్పేస్ ఏజెన్సీల మధ్య ఇదే తొలి ప్రాజెక్టు. ఇస్రో వల్ల ఆర్థికంగానూ మనకు లాభాలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే గడిచిన తొమ్మిదేళ్లలో ఇస్రో విదేశీ శాటిలైట్లను లాంచ్ చేయడం ద్వారా రూ.3,300కోట్లు ఆర్జించింది. ఇదే తొమ్మిదేళ్లలో 424 శాటిలైట్లను ఇస్రో ప్రయోగిస్తే.. అందులో 389 విదేశీ శాటిలైట్లే ఉన్నాయి.

**ఏ దేశం ఎన్నిసార్లు చందమామను చేరింది?** చందమామపై అడుగుపెట్టిన నాలుగో దేశం ఇండియా అని మనలో చాలామందికి తెలుసు. కానీ, ఇప్పటి వరకు ఏయే దేశాలు ఎన్ని సార్లు చంద్రుడిపై అడుగుపెట్టాయో తెలుసా? అమెరికా 11, రష్యా – 7, చైనా – 3, ఇండియా – 1.




**రాకెట్ అంటే ఏంటి? ఎన్ని ఉన్నాయి?**

అంతరిక్షానికి సంబంధించి ఏదైనా ప్రయోగం చేయాలంటే.. దాని కోసం ఉపగ్రహాలను భూమి నుంచి పంపించాల్సి ఉంటుంది. అలా ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి మోసుకెళ్లే మెషీన్నే శాటిలైట్ లాంచ్ వెహికల్ అంటారు. ప్రయోగాల్లో ఈ రాకెట్లదే కీలకపాత్ర. ఇస్రో ఇప్పటివరకు 5 వెహికల్స్ రూపొందించింది.

SLV – శాటిలైట్ లాంచ్ వెహికల్

ASLV – అగ్మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్

PSLV – పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్

GSLV – జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్

SSLV – స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్.

గత కొన్నేళ్లుగా ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు PSLV, GSLV లనే ఇస్రో ఎక్కువగా వాడుతోంది. ముఖ్యంగా PSLV ద్వారా ఇప్పటివరకు అత్యధికంగా ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. SLV,ASLV ప్రస్తుతం వాడుకలో లేవు. ఇక SSLV విషయానికి వస్తే.. ఇస్రో ఇటీవల రూపొందించిన కొత్త శాటిలైట్ లాంచ్ వెహికల్ ఇదే.

భూమికి అత్యంత సమీపాన గల భారీ ఖగోళ వస్తువు చంద్రుడే. ఖగోళ అన్వేషణలో పోటీపడుతూ తమ ఆధిపత్యం ప్రకటించుకోవడానికి అమెరికా, రష్యా చంద్రుడిపైకి పోటాపోటీగా రాకెట్లు పంపాయి. 1950 దశకం నుంచి 1970 దశకం వరకు రష్యా, అమెరికా పోటాపోటీగా వరుస ప్రయోగాలు జరిపాయి. అయితే తొలిసారి చంద్రమండలం పైకి విజయవంతంగా చేరినది మాత్రం రష్యాకు చెందిన లూనా–2 (13 సెప్టెంబర్ 1959). అదేవిధంగా 1966లో రష్యా ప్రయోగించిన లూనా–9కు తొలిసారి చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ఘనత దక్కింది. తొలిసారి మానవులను చంద్రుని కక్ష్యలోకి (అపోలో–8) అమెరికా పంపగలిగింది. చంద్రుడి మీద మానవులను అడుగుపెట్టించిన ఘనత (అపోలో–11, జూలై 1969)కూడా అమెరికాకు

దక్కింది. ఈ ప్రయోగంలో తొలిసారిగా చందమామపై అడుగిడిన వ్యక్తి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్. 1968–72 వరకు అపోలో సిరీస్ ప్రోగ్రామ్‌లో భాగంగా అమెరికా వ్యోమగాములను చంద్రుడిపైకి వరుసగా పంపింది. 1950 నుంచి 1970 వరకు 99 అంతరిక్ష నౌకలను రెండు దేశాలూ పోటాపోటీగా పంపాయి. అమెరికా వ్యోమగాములను పంపే లక్ష్యాలతో ప్రయోగాలు చేస్తే, రష్యా రోవర్లను దింపి చంద్రుడి పైనుంచి శాంపిల్స్ సేకరించింది. అధిక బడ్జెట్ వ్యయాల వల్ల తన ప్రయోగాలను అమెరికా విరమించుకోవడం వల్ల రష్యా కూడా వెనక్కి తగ్గింది. ఈ విధంగా 1970, 1980 దశకాల్లో ఎటువంటి ప్రయోగాలు చేయలేదు. 1990లో జపాన్ తన Clementine మిషన్‌ను ప్రయోగించడంతో చంద్రుడి పైకి అంతరిక్ష నౌకను పంపిన మూడో దేశంగా పేరుగాంచింది. 1990 దశకం నుంచి మళ్లీ చంద్ర మండల యాత్రలు ప్రారంభమయ్యాయి. కాలక్రమేణా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (2003), చైనా (2007), ఇండియా (2008), లక్సెంబర్గ్, ఇజ్రాయెల్, ఇటలీ, సౌత్ కొరియా, యూఏఈ కూడా పాల్గొన్నాయి. ఇప్పటి వరకు 146 అంతరిక్ష నౌకలను చంద్ర మండలంపైకి వివిధ దేశాలు ప్రయోగించగా విజయవంతం అయినవి కేవలం 87.



**చంద్రుడు**

సౌర వ్యవస్థలో ఉన్న ఉపగ్రహాల్లో 5వ అతిపెద్దది

చుట్టుకొలత: 10921 కిలోమీటర్లు

విస్తీర్ణం: 3.783X107 $Km^2$ (భూమిలో ఇది 0.074 భాగం)

ద్రవ్యరాశి: 7.342X1022 kg (భూమిలో 0.02)

సగటు సాంద్రత: 3.344g/cm2

ఉపరితల గురుత్వాకర్షణ: 1.622 m/s2 (or) 0.16549

పలాయన వేగం: 2.38 km/s (or) 8600 km/m

సౌర వ్యవస్థ ఏర్పడిన తరువాత తొలి 5 కోట్ల సంవత్సరాల లోపే చంద్రుడు ఆవిర్భవించినట్లు అంచనా. చంద్రుడు ప్రస్తుతం భూమి నుంచి 3,84,400 కిలోమీటర్ల దూరంలో ఉన్నాడు. ఇటీవలి ఓ అధ్యయనం ప్రకారం 320 కోట్ల సంవత్సరాల కిందట చంద్రుడు భూమి నుంచి 2,70,000 కిలోమీటర్ల దూరంలోనే ఉండేవాడు.

చంద్రుడు ఏడాదికి 1.5 అంగుళాలు ( 3.8 సెం.మీ.) దూరంగా వెళ్తున్నట్లు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. దానివల్ల భూమిపై రోజులో కాలం స్వల్పంగా పెరుగుతోంది.

"ఒక వ్యక్తి బరువు భూమి మీద 80 కిలోలు అయితే, అదే చంద్రునిపై బరువు 13.3 కిలోలు మాత్రమే ఉంటుంది. చంద్రుని గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇలా జరుగుతుంది.

1969, 1972 మధ్య అమెరికా పంపిన అపోలో మిషన్ల ద్వారా మొత్తం ఆరుసార్లు చంద్రునిపై మనుషులు దిగారు. అపోలో 17 మిషన్ ద్వారా మనుషులు చివరిసారిగా 1972 డిసెంబర్‌లో చంద్రునిపైకి వెళ్లారు.

చంద్రుడు భూమి నుండి చూస్తే కాంతివంతంగా కనిపిస్తాడు. అలా చూసినప్పుడు చంద్రుడు తెల్లగా ఉన్నాడని అనిపిస్తుంది. వాస్తవానికి చంద్రుడు తెలుపు రంగులో ఉండడు. చంద్రుడిని దగ్గరగా చూసినప్పుడు, అది ముదురు బూడిద రంగులో ఉంటుంది.



**కిషోర్ ఆదిపూడి**
Exams Trainer
**కరెంట్ అఫైర్స్ విషయ నిపుణులు**
**ఆంధ్రప్రదేశ్**
www.examstrainer.in

# అంతర్జాతీయం

## పాక్ తాత్కాలిక ప్రధానిగా కకర్

ఇటీవల పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ రద్దు చేస్తున్నట్లు పాకిస్థాన్ అధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో పాకిస్థాన్ తాత్కాలిక ప్రధానిగా బలూచిస్థాన్ అమీ పార్టీకి చెందిన అన్వరుల్ ఎ హక్ కకర్ ఆగస్టు 14న ప్రమాణం చేశారు. పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అసెంబ్లీ కాల పరిమితి పూర్తయిన 60రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. పదవీ కాలం పూర్తవ్వకుండా రద్దు అయితే 90రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలి.

## పాక్ ప్రధాని ప్రత్యేక యాసిన్ సహాయకురాలిగా మలిక్ భార్య

జమ్మూ, కశ్మీర్ వేర్పాటువాద నాయకుడు యాసిన్ మలిక్ భార్య మిశాల్ హుస్సేన్ మలిక్, పాకిస్థాన్ తాత్కాలిక ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కకర్ కు ప్రత్యేక సహాయకురాలిగా నియమితులయ్యారు ఈ విషయాన్ని పాక్ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. మిశాల్ పాకిస్థాన్ పౌరురాలు. కాగా.. ఉగ్రవాదులకు నిధులు అందించిన ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో గతేడాది మే నెలలో మిశాల్ భర్త యాసిన్ మలిక్ కు భారత ఎన్ఐఏ కోర్టు జీవిత ఖైదు విధించింది. దేశానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రోత్సహించడం, క్రిమినల్ కుట్ర, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో ప్రమేయం వంటి తీవ్రమైన ఆరోపణలు యాసిన్ మలిక్ ఎదుర్కొంటున్నారు. తన మీద వచ్చిన ఆరోపణలన్నింటినీ ఆయన అంగీకరించారు.

## టిక్ టాక్ న్యూయార్క్ నిషేధం

ప్రభుత్వ డివైజ్లలో టిక్ టాక్ పై నిషేధం విధిస్తూ న్యూయార్క్ సిటీ నిర్ణయం తీసుకుంది. భద్రతా సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అమెరికాలోని పలు రాష్ట్రాలు ఈ యాప్ పై నిషేధం విధించాయి. కాగా.. టిక్ టాక్ తమకు సాంకేతికంగా భద్రతా ముప్పు తీసుకొస్తోందని న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఒక ప్రకటనలో తెలిపారు. 150 మిలియన్లకు పైగా అమెరికన్లు ఉపయోగిస్తున్న టిక్ టాక్, చైనీస్ టెక్ దిగ్గజం బైటాన్స్ యాజమాన్యంలో ఉన్న విషయం తెలిసిందే.

## వెలుగులోకి కరోనా కొత్త వేరియంట్

కరోనా మరో కొత్త వేరియంట్ రూపం దాల్చింది. 'బీఏ.2.86' వేరియంట్ ను అమెరికా, డెన్మార్క్, ఇజ్రాయెల్ లో వైద్యులు గుర్తించారు. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా స్పందించింది. దీన్ని వేరియంట్ అండర్ మానిటరింగ్ పేర్కొన్నామని తెలిపింది. ఇలాంటి వేరియంట్లు ఇప్పటికే ఏడు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

## మనిషికి పంది మూత్రపిండం

అమెరికాలో బ్రెయిన్డెడ్ అయిన వ్యక్తికి వరాహ(పంది) మూత్రపిండాన్ని అమర్చగా అది సఫలం అయ్యింది. మూత్రపిండం అమర్చి నెలరోజులు అవుతున్నా ఇంకా పనిచేస్తోందని న్యూయార్క్ వర్సిటీకి చెందిన ట్రాన్స్ ప్లాంట్ ఇన్స్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ రాబర్ట్ మాంట్గోమెరి తెలిపారు. ఇంతకు ముందు పంది మూత్రపిండాన్ని అమర్చే ప్రయోగం చేయగా.. అది రెండు రోజులు మాత్రమే పనిచేసిందని రాబర్ట్ తెలిపారు. గతేడాది మేరీలాండ్ వర్సిటీ పంది గుండెను ఓ వ్యక్తికి అమర్చగా అతను రెండు నెలలు మాత్రమే బ్రతికాడు.

## పాకిస్థాన్ పార్లమెంట్ రద్దు

మరో మూడు రోజుల్లో పార్లమెంటు పదవీకాలం ముగియనుండగా.. పాకిస్థాన్ పార్లమెంట్ రద్దయింది. ప్రధాని షాబాజ్ షరీఫ్ సలహా మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 58-1 ప్రకారం ఆగస్టు 9న పార్లమెంట్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రధాని షాబాజ్ షరీఫ్ కేబినెట్ రద్దు అయింది. ఆపద్ధర్మ ప్రధానిని నియమించేవరకు ఆయనే ప్రధాని పదవిలో కొనసాగనున్నారు. 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, అప్పటివరకు అక్కడ తాత్కాలిక ప్రభుత్వం కొనసాగనుంది.

## ప్రపంచంలోనే అతిపెద్ద ఫెర్రిస్ వీల్ మూసివేత

రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద ఫెర్రిస్ వీల్ 'ఐన్ దుబాయ్' మూతపడింది. తెరిచిన కొన్ని నెలలకే రహస్యంగా మూయడానికి గల కారణాలు తెలియలేదు. ఐన్ దుబాయ్ 250 మీటర్ల ఎత్తు ఉండగా, దాని ప్రతి లెగ్ 15 లండన్ బస్సుల పొడవు ఉంటుంది.

## ఇరాక్‌లో టెలిగ్రామ్ పై ఆంక్షలు

ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ పై ఇరాక్ ఆంక్షలు విధించింది. వినియోగదారుల వ్యక్తిగత డేటా సమగ్రతను కాపాడటానికి, జాతీయ భద్రతా సమస్యలను దృష్టిలో పెట్టుకొని యాప్ ని బ్లాక్ చేసినట్లు ఇరాక్ మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్స్ పేర్కొంది. వినియోగదారుల సమాచారాన్ని టెలిగ్రామ్ దుర్వినియోగం చేసిందని చెప్పింది.

## సిరియాపై ఇజ్రాయెల్ దాడి

సిరియాలోని డమాస్కస్ పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు సిరియన్ సైనికులు మరణించగా.. మరో నలుగురు గాయపడినట్లు సిరియన్ స్టేట్ మీడియా సోమవారం ప్రకటించింది. 1967లో సిరియా నుంచి ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న గోలన్ హైట్స్ నుంచి ఈ దాడికి సంబంధించిన సూచనలు వచ్చినట్లు నివేదించింది. కాగా.. ఈ దాడిలో సిరియా వైమానిక దళం కొన్ని క్షిపణులను కూల్చివేసింది.

## తీవ్రవాదం నిరోధానికి బ్రిటన్ నిర్ణయం

తమ దేశంలో ఖలిస్థానీ తీవ్రవాదం నిరోధానికి కొత్తగా 95,000 పౌండ్లు కేటాయిస్తున్నట్లు బ్రిటన్ భద్రతా మంత్రి టామ్ టగెన్హాట్ ప్రకటించారు. లండన్ లోని భారత హైకమిషన్ కార్యాలయంపై ఖలిస్థానీ వాదులు మార్చిలో దాడి చేశారు. అప్పటి నుంచి బ్రిటన్ లో ఖలిస్థానీ కార్యకలాపాలపై భారత్ నిరసనాగ్రహాలు తెలుపుతోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ ఈ నిర్ణయం తీసుకోవడంతో భారత్, బ్రిటన్ మధ్య భద్రతాపరమైన సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఇరు దేశాలు భావిస్తున్నాయి.

## జాబిల్లిపైకి రష్యా రాకెట్

చంద్రుడిపై మట్టి ఆనవాళ్లను సేకరించడానికి రష్యా దాదాపు 5 దశాబ్దాల తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువమే లక్ష్యంగా 'లునా-25' పేరుతో రాకెట్ను ప్రయోగించింది. మాస్కోకు తూర్పున 3,450 మైళ్ల దూరంలో వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ ప్రాంతం నుంచి శుక్రవారం ఉదయం 2.30 నిమిషాలకు నింగిలోకి పంపించారు.

1959 జనవరిలో 'లూనా 1' పేరిట రాకెట్ను పంపించగా అది ఫెయిల్ అయింది. మళ్లీ సెప్టెంబర్ 13న 'లూనా 2' పేరిట మొదటిసారి చంద్రుడిపై కాలు మోపింది. ఇప్పటి వరకు 44 రాకెట్లు పంపించగా అందులో 15 విజయం సాధించగా, 29 ఫెయిల్ అయ్యాయి.

## అతిపెద్ద విండ్ టర్బైన్ రూపొందించిన చైనా

ప్రపంచంలోనే అతి పెద్ద విండ్ టర్బైన్ MySE-16-260ను చైనా ఇటీవల రూపొందించింది. ఇది సంవత్సరానికి 36,000 ఇళ్లకు కరెంట్ అందించగలదు. 16-మెగావాట్ల సామర్థ్యమున్న ఈ టర్బైన్ 67 అంతస్తుల భవనం కంటే ఎత్తుగా ఉంది. ఇది ఫుజియాన్ ప్రావిన్స్ సమీపంలో ఒక ఆఫ్షోర్ విండ్ ఫామ్లో ఉంది. ఈ టర్బైన్ ప్రపంచంలోనే అతి పెద్దదిగా పేరు తెచ్చుకుంది. ఇది ఫుట్బాల్ మైదానం కంటే రెండు రెట్లు పొడవుతో వ్యాపించే రోటర్ బ్లేడ్లను కలిగి ఉండటం ప్రత్యేకం.

## కెనడా ప్రధాని ట్రూడో విడాకులు

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, ఆయన భార్య సోఫీ విడాకులు తీసుకుంటున్నారు. ఈ విడాకులతో తమ 18 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నారు. ట్రూడో, సోఫీలు 2005లో పెళ్లి చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరూ విడాకులు తీసుకున్నప్పటికీ కలిసే ప్రజల్లోకి వస్తారని ట్రూడో కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. పదవిలో ఉండగా విడాకులు తీసుకున్న రెండో కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో నిలిచారు. అంతకుముందు ఆయన తండ్రి ఎలియట్ ట్రూడో కూడా ప్రధాని పదవిలో ఉన్నప్పుడే తన భార్య మార్గరెట్ ట్రూడో నుంచి విడాకుల ద్వారా విడిపోయారు.

## చైనాలో రాత్రిపూట ఇంటర్నెట్ బంద్

చిన్నారులు ఆన్లైన్ గేమ్స్ ఆడుకునే విషయంలో ఆంక్షలు విధించిన చైనా.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. మైనర్లు స్మార్ట్ ఫోన్ ఉపయోగించే సమయాన్ని రోజుకు గరిష్ఠంగా రెండు గంటలకు పరిమితం చేస్తూ జిన్ పింగ్ సర్కారు ఆంక్షలను తీసుకొస్తోంది. చైనా అంతర్జాల నియంత్రణ సంస్థ అయిన 'సైబర్స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా' (సీఏసీ) ఇందుకు సంబంధించిన నిబంధనల ముసాయిదాను బుధవారం విడుదల చేసింది. ఈమేరకు మైనర్లకు రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల మధ్య ఇంటర్నెట్లోని చాలా సేవలు మొబైల్ ద్వారా అందుబాటులో ఉండవు.

## రష్యా పోర్టుపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

నల్లసముద్రంలో రష్యాకు చెందిన పోర్టు నోవోరోసిస్క్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసినట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ ఓడరేవు రష్యా ఎగుమతులకు అత్యంత కీలకమైంది. 5.5 మీటర్ల పొడవు, టన్ను బరువుండే ఈ డ్రోన్లకు 60 గంటల పాటు 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం ఉంది. వీటిల్లో 200 కిలోల పేలుడు పదార్థాలను కూడా అమర్చవచ్చు. కాగా.. 3 మూడు ప్రధాన పోర్టులపై రష్యా దాడులు చేస్తూ వస్తోంది. దీంతో ఉక్రెయిన్ కూడా డ్రోన్ దాడులు తీవ్రతరం చేసింది.

## క్యాన్సర్ ఔషధం అభివృద్ధి చేసిన అమెరికా శాస్త్రవేత్తలు

రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్లు సహా వివిధ రకాల కణుతులను అంతం చేయగల సరికొత్త ఔషధాన్ని ఏవోహెచ్ 1996' పేరుతో అమెరికా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ప్రధానంగా చిన్నారుల్లో ప్రమాదకర న్యూరోబ్లాస్టోమానూ ఈ ఔషధం నయం చేయగలదు. 1996లో ఇండియానాలో జన్మించి.. న్యూరోబ్లాస్టోమా రణంగా 9ఏళ్ల వయసులో కన్నుమూసిన అన్నా ఒలీవియా హీలీ అనే చిన్నారి జ్ఞాపకార్థం ఈ ఔషధానికి 'ఏవోహెచ్1996' అనే పేరు పెట్టారు. ప్రస్తుతం ఇది క్లినికల్ ట్రయల్స్ దశలో ఉంది. మెదడు, అండాశయం, చర్మం, ఊపిరితిత్తుల క్యాన్సర్లను నయం చేయడంలోనూ ఈ ఏవోహెచ్ 1996 ఉపయోగపడగలదని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అంతరిక్షంలో కనిపించిన 'ప్రశ్న ఆకారం

ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన టెలిస్కోప్ అయిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్.. అంతరిక్షంలో ఒక రహస్యమైన ప్రశ్న గుర్తు ఆకారపు వస్తువు గుర్తించింది. అది సుదూర గెలాక్సీ కావచ్చు లేక రెండు గెలాక్సీలు ఒకదానితో ఒకటి తాకుతూ ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ వస్తువు ఏంటో గుర్తించడానికి మరింత పరిశోధన అవసరమని అమెరికాకు చెందిన స్పేస్ టెలిస్కోప్ సైన్స్ ఇన్స్టిట్యూట్ పేర్కొంది.

## బ్రిక్స్ లోకి కొత్తగా కి మరో 6 దేశాలు

బ్రిక్స్ కూటమిలో మరో ఆరు కొత్త దేశాలు చేరనున్నాయి. అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈకి పూర్తి స్థాయి సభ్యత్వం ఇవ్వాలని కూటమి నిర్ణయించింది. దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్ బర్గ్ లో మూడు రోజుల పాటు జరిగిన శిఖరాగ్ర భేటీలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా ఈ మేరకు ప్రకటన చేశారు. 2024 జనవరి 1 నుంచి ఈ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందని తెలిపారు. దీంతో బ్రిక్స్ బలం 5 నుంచి 11 దేశాలకు పెరగనుంది. 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలు బ్రిక్ గా ఏర్పాటయ్యాయి. దక్షిణాఫ్రికా చేరికతో 2010 నుంచి బ్రిక్స్ గా రూపాంతరం చెందింది.

## అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ అరెస్ట్

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టయ్యారు. 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిగ్గింగ్, కుట్ర తదితర కేసులు ఆయనపై ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ అట్లాంటా ఫుల్టన్ కౌంటీ జైలు వద్ద పోలీసులకు లొంగిపోయారు. గతంలోనూ ఇవే ఎన్నికలకు సంబంధించిన కేసులోనే ట్రంప్ అరెస్టయ్యారు. 20 నిమిషాల పాటు జైలులో గడిపిన ట్రంప్.. ఆ తర్వాత బెయిల్ పై బయటికి వచ్చారు.

## రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డిబేట్ లో భారతీయ సంతతి వ్యక్తి రామస్వామి

రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డిబేట్ లో భారత సంతతికి చెందిన అమెరికా వ్యాపారవేత్త వివేక్ రామస్వామి పాల్గొన్నారు. డిబేట్ ముగిసిన గంటలోనే రామస్వామి 4,50,000 డాలర్లు (రూ.3.72 కోట్లకు పైగా) సేకరించినట్లు ఆయన క్యాంపెయిన్ ప్రతినిధి ట్రిసియా మెక్ లాఫ్లిన్ అమెరికా న్యూస్ ఏజెన్సీ ఏపీకి చెప్పారు. రామస్వామి రిపబ్లికన్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా బరిలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ డిబేటు హాజరు కాకపోవడంతో రామస్వామి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయనకు 28 శాతం మంది మద్దతు పలికారు. కాగా.. రామస్వామితో పాటు రిపబ్లికన్ నేత, దక్షిణ కరోలినా గవర్నర్ నిక్కీ హేలీ, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీన్, మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ కూడా అభ్యర్థి రేసులో ఉన్నారు.

## చంద్రుడి మీద కూలిపోయిన రష్యా స్పేస్ క్రాఫ్ట్ లూనా-25

50ఏళ్ల తర్వాత చంద్రుడి దక్షిణ ధృవమే లక్ష్యంగా రష్యా ప్రయోగించిన లూనా-25 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి మీద కూలిపోయిందని ఆ దేశ అంతరిక్ష సంస్థ రాస్ కాస్మోస్ ప్రకటించింది. గత శనివారం మధ్యాహ్నం 2:57 గంటల తర్వాత లూనా-25తో సంబంధాలు తెగిపోయాయని రష్యా స్టేట్ స్పేస్ కార్పొరేషన్ రాస్ కాస్మోస్ ఆదివారం ఉదయం తెలిపింది. ఇస్రో పంపిన చంద్రయాన్-3, రష్యా పంపిన లూనా25 ఒకేరోజు చంద్రుడి మీద ల్యాండ్ కావాల్సి ఉంది. కాగా.. సాంకేతిక వైఫల్యం కారణంగా అది ఫెయిల్ అయినట్లు రష్యా వెల్లడించింది.

## భూమి నుంచి దూరం జరుగుతున్న చందమామ

భూభ్రమణ శక్తి కారణంగా చంద్రుడు మన నుంచి క్రమంగా దూరం జరుగుతున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రతి ఏటా 3.78 సెంటీమీటర్ల మేర భూమికి దూరంగా వెళుతోందని వెల్లడించారు. చందమామ ఏర్పడినప్పుడు ఇప్పటితో పోలిస్తే 10 రెట్లు దగ్గరగా ఉండేదట. ప్రస్తుతం చంద్రుడు భూమికి దూరంగా వెళుతుండటంతో కొన్ని లక్షల ఏళ్ల తర్వాత భూమి మీదున్నవాళ్లు సంపూర్ణ చంద్రగ్రహణాన్ని చూడలేరని శాస్త్రవేత్తలు అభిప్రాయడుతున్నారు.

## ఇస్రోతో జతకట్టనున్న జపాన్

చంద్రయాన్-3 సక్సెస్ కావడంతో.. త్వరలోనే ఇస్రో చంద్రయాన్-4 ప్రయోగాన్ని జపాన్ ఏరోస్పేస్ ఎక్స్ప్లోరేషన్ ఏజెన్సీ(JAXA)తో కలిసి చేపట్టనుంది. ఈ ప్రాజెక్ట్ కి చంద్రయాన్-4 లేదా లుపెక్స్ అని నామకరణం చేసే అవకాశం ఉందని ఇస్రో వర్గాలు తెలియజేశాయి. 2026-2028 మధ్య కాలంలో ఈ ప్రాజెక్ట్ సాకారం అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రయోగం జపాన్ కు చెందిన హెచ్-3 రాకెట్ ద్వారా జరగనుంది.

## ఛాతీ ఎక్స్-రే చూసి వయస్సు చెప్పే AI మోడల్

కొత్తగా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మోడల్ ఛాతీ ఎక్స్-రే ఆధారంగా మనుషుల వయస్సును అంచనా వేయగలదని 'ది లాన్సెట్ హెల్తీ లాంగేవిటీ జర్నల్' పేర్కొంది. ఈ మోడల్ హైపర్టెన్షన్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను కూడా గుర్తిస్తుందని జపాన్ లోని ఒసాకా మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయం చేసిన ఓ పరిశోధన తేల్చింది. ఈ పరిశోధనలు మెడికల్ ఇమేజింగ్లో పురోగతిని గుర్తించాయని, ముందస్తుగా వ్యాధిని గుర్తించేందుకు మార్గం సుగమం చేశాయని పరిశోధకులు తెలిపారు.

## భారతీయ చిన్నారులకు ఇంటర్నేషనల్ యంగ్ ఎకో హీరో పురస్కారాలు

ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న చిన్నారులకు అమెరికాలోని 'యాక్షన్ ఫర్ నేచర్' అనే స్వచ్ఛంద సంస్థ 'ఇంటర్నేషనల్ యంగ్ ఎకో హీరో అవార్డ్ -2023' పేరుతో అవార్డులు అందిస్తోంది. కాగా.. ఈసారి అవార్డులకు మొత్తం 17 మంది బాలలు ఎంపిక కాగా.. అందులో ఐదుగురు భారతీయులు ఉన్నారు. మేరఠ్ తక్కు చెందిన ఐహా దీక్షిత్, బెంగళూరుకి చెందిన మాన్య హర్ష, ఢిల్లీ నుంచి నిర్వాణ్ సోమానీ, మన్నత్ కౌర్, ముంబై నుంచి కర్ణవ్ రస్తోగీ ఈ అవార్డులకు ఎంపికయ్యారు. యాక్షన్ ఫర్ నేచర్ సంస్థ ప్రతిఏటా ఈ పురస్కారాలు ఇస్తోంది.

## తీవ్రవాదం నిరోధానికి బ్రిటన్ నిర్ణయం

తమ దేశంలో ఖలిస్థానీ తీవ్రవాదం నిరోధానికి కొత్తగా 95,000 పౌండ్లు కేటాయిస్తున్నట్లు బ్రిటన్ భద్రతా మంత్రి టామ్ టగెన్హాట్ ప్రకటించారు. లండన్ లోని భారత హైకమిషన్ కార్యాలయంపై ఖలిస్థానీ వాదులు మార్చిలో దాడి చేశారు. అప్పటి నుంచి బ్రిటన్ లో ఖలిస్థానీ కార్యకలాపాలపై భారత్ నిరసనాగ్రహాలు తెలుపుతోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ ఈ నిర్ణయం తీసుకోవడంతో భారత్, బ్రిటన్ మధ్య భద్రతాపరమైన సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఇరు దేశాలు భావిస్తున్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత వృద్ధుడు కన్నుమూత

ప్రపంచంలోనే అత్యంత వృద్ధుడిగా భావిస్తున్న బ్రెజిల్‌కు చెందిన జోస్ పౌలినో గోమ్స్ కన్నుమూశారు. బ్రెజిల్?లోని పెడ్రా బోనిటాలో గల తన ఇంట్లో అతడు కన్నుమూశాడు. 127 ఏండ్ల గోమ్స్..? మల్టీ ఆర్గాన్స్? ఫెయిల్? కావడంతో కన్నుమూశారు. గోమ్స్ 1895, ఆగస్టు 4న జన్మించాడు. ఆయన రెండు ప్రపంచ యుద్ధాలను చూశాడు. అలాగే, మూడు మహమ్మారుల నుంచి బయటపడ్డాడు.

## వాట్సాప్ కు ప్రత్యామ్నాయంగా పాకిస్తాన్ బీప్ యాప్

పాకిస్తాన్ దేశం సొంతంగా ఓ యాప్ ను రూపొందించింది. వాట్సాప్ కు ప్రత్యామ్నాయంగా ఈ యాప్ ను ప్రారంభించింది. బీప్ పాకిస్తాన్ పేరుతో అభివృద్ధి చేసిన యాప్ ను ఆ దేశ ఐటీ మంత్రి అమీనుల్ హక్ ఆవిష్కరించారు. వాట్సాప్ యాప్ కు ప్రత్యామ్నాయంగా పాకిస్తాన్ యాప్ ను రూపొందించిందని పేర్కొన్నారు. బీప్ పాకిస్తాన్ యాప్ ప్రస్తుతం ట్రయల్ దశలో ఉందని ఆ దేశ ఐటీ మంత్రి అమీనుల్ హక్ తెలిపారు. 30 రోజుల పాటు దీన్ని పరీక్షిస్తామని..విజయవంతం అయిన తర్వాత ఏడాది పాటు ప్రభుత్వ స్థాయిలో ఉపయోగిస్తామన్నారు. బీప్ పాకిస్తాన్ యాప్ లో వాట్సాప్ వలే చాటింగ్, ఆడియో, వీడియో కాల్స్ చేసుకోవచ్చు. బీప్ పాకిస్థాన్ అప్లికేషన్‌లో డాక్యుమెంట్ షేరింగ్, సెక్యూర్డ్ మెసేజింగ్, కాన్ఫరెన్స్ కాల్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

## 400 ఏళ్ల నాటి పిల్లల అస్తి పంజరాలు

యూరప్ దేశం పోలాండ్‌లోని ఒస్ట్రోమెక్కో పరిధిలోని పెయిన్ అనే గ్రామంలోని ఓ స్మశానానికి ఆనుకుని ఉన్న ప్రదేశంలో ఈ వ్యాంపైర్ (రక్తపిశాచి) సమాధిని గుర్తించారు. టోరన్‌లోని నికోలస్ కోపర్నికస్ యూనివర్సిటీకి చెందిన ఆర్కియాలజీ బృందం ఈ పరిశోధన చేపట్టింది. అది 400 సంవత్సరాల నాటి పిల్లల అస్థిపంజరాలను కనుగొన్నారు. దాని కాళ్లను ... చేతులను తాళ్లతో కట్టేసి తాళాలు వేసి ఉంది. నెక్రోపోలిస్‌లోని గుర్తు తెలియని సమాధిలో అవశేషాలను కనుగొన్నారు, ఈ పదం గ్రీకు నుండి ఉద్భవించింది, నెక్రోపోలిస్ అంటే చనిపోయిన వారి నగరం.

## క్యాన్సర్‌కు కొత్త మందు

క్యాన్సర్‌కు అమెరికా పరిశోధకులు కొత్త మందును అభివృద్ధి చేశారు. దీనికి ఏవోహెచ్1996గా పేరు పెట్టారు. ఒక పాపకు నివాళిగా ఈ డ్రగ్‌కు పేరుపెట్టారు. అన్నా ఓలివియా హీలీ (ఏవోహెచ్) అనే చిన్నారి 1996లో అమెరికాలోని

ఇండియానాలో జన్మించింది. న్యూరోబ్లాస్టోమా క్యాన్సర్ బారిన పడిన ఆ చిన్నారి పోరాడి తన తొమ్మిదవ ఏటా 2005లో మరణించింది. ఆ పాప మరణం పరిశోధకులను తీవ్రంగా కలిచివేసింది. దీంతో ఇకపై ఈ వ్యాధి బారిన పడి ఏ ఒక్క చిన్నారి ప్రాణం పోకూదనే ఉద్దేశంతో ఈ డ్రగ్‌ను అభివృద్ధి చేశారు.

## మనిషికి పంది కిడ్నీ.. అమెరికా డాక్టర్ల రికార్డ్

జీవన్మృతుడైన ఓ వ్యక్తికి జన్యుమార్పిడి చేసిన పంది మూత్రపిండాన్ని డాక్టర్లు అమర్చిన సంఘటన అమెరికాలో జరిగింది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల రోజుల క్రితం బ్రెయిన్ డెడ్ అయిన 57 ఏళ్ల వ్యక్తి శరీరంలో జులై 14న పంది కిడ్నీ అమర్చారు. ఈ ప్రయోగం విజయం కావడంతో రెండో రోజు నుంచి మూత్రం విడుదలవుతోంది. నెల రోజులుగా ఆ అవయవం బాగా పని చేస్తుండటంతో వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి పనే చేయగా పంది కిడ్నీ రెండు రోజులకు మించి పని చేయలేదని, ఇప్పుడు ఏకంగా నెల రోజులుగా పని చేయడం మిరాకిల్ అంటున్నారు న్యూయార్క్ వర్సిటీకి చెందిన ట్రాన్స్ ప్లాంట్ఇన స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ రాబర్ట్ మాంట్గోమెరి.

## గూగుల్ కు 32 వేల డాలర్ల ఫైన్ రష్యా కోర్టు ఆదేశాలు

గూగుల్‌కు రష్యా కోర్టు 3 మిలియన్ల రూబుల్స్ (32,000 యూఎస్ డాలర్లు) ఫైన్ విధించింది. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఫేక్ వీడియోలను తొలగించడంలో గూగుల్ విఫలమైందని కోర్టు ఆరోపించింది. గూగుల్ యాజమాన్యంలోని యూట్యూబ్ వీడియో సర్వీస్‌లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన ఫేక్ వీడియోలు ఉన్నాయి. వీటిని తొలగించకపోవడంతో కోర్టు గూగుల్?ను దోషిగా తేల్చింది.

## రష్యా ల్యాండర్ కూలిపోయింది

చంద్రుడిపై పరిశోధనల కోసం రష్యా చేపట్టిన లూనా 25 మిషన్ విఫలమైంది. చంద్రుడి ఉపరితలంపై లూనా 25 స్పేస్ క్రాఫ్ట్ కూలిపోయింది. ఈ మేరకు రష్యా అంతరిక్ష సంస్థ రోస్ కాస్మోస్ ఒక ప్రకటన విడుదల చేసింది. స్పేస్ క్రాఫ్ట్‌ను ప్రిల్యాండింగ్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టే క్రమంలో ఎమర్జెన్సీ నెలకొందని తెలిపింది. దీంతో కక్ష్య తగ్గించడం సాధ్యం కాలేదని, స్పేస్ క్రాఫ్ట్ కంట్రోల్ తప్పిందని వివరించింది. చందమామపై పరిశోధనల కోసం రోస్ కాస్మోస్ 47 ఏళ్ల తర్వాత లూనా 25 మిషన్ చేపట్టింది. లూనా 25 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై సోమవారం దిగాల్సి ఉంది. కానీ, చివరి క్షణంలో కంట్రోల్ తప్పి చంద్రుడి ఉపరితలంపై కూలిపోయింది.

# జాతీయం

## మన్మోహన్ రికార్డును సమం చేసిన ప్రధాని మోదీ

ఆగస్టు 15 సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ అరుదైన రికార్డు సృష్టించారు. ఎర్రకోట నుంచి వరుసగా పదేళ్లు పతాకావిష్కరణ చేసిన మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ నిలిచారు. కాగా.. గతంలో కాంగ్రెస్ నుంచి ప్రధానిగా ఎన్నికైన మన్మోహన్ సింగ్ వరుసగా పదిసార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగించారు.

## బల్క్ సిమ్ తీసుకుంటే.. కేవైసీ తప్పనిసరి

సిమ్ డీలర్లకు పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాలు, మోసపూరిత ఫోన్ కాల్స్ కి అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతోనే ఈ ఆంక్షలు విధించింది. ఎక్కువ మొత్తంలో సిమ్ కార్డ్ కనెక్షన్ల జారీపై ఆంక్షలు విధిస్తున్నట్లు కేంద్ర టెలికాం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.10లక్షల జరిమానా విధించనున్నారు. అలాగే బల్క్ సిమ్ తీసుకున్న వాళ్లకి కేవైసీ తప్పనిసరి.

## వరదల సమాచారం ఇచ్చే 'ఫ్లడ్ వాచ్' యాప్

దేశంలో వరదల సమాచారాన్ని ప్రజలకు రియల్ టైంలో అందించడానికి సెంట్రల్ వాటర్ కమిషన్ 'ఫ్లడ్ వాచ్' యాప్ ను విడుదల చేసింది. ప్రజలు తమ మొబైల్ ఫోన్ లో ఈ యాప్ ద్వారా సమీప ప్రాంతాల్లోని వరద సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని కమిషన్ ఛైర్మన్ కుష్విందర్ ఓహ్రా వెల్లడించారు. ప్రస్తుతం ఆండ్రాయిడ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఈ యాప్.. త్వరలోనే ఐఓఎస్ వినియోగదారులకూ అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు.

## దేశంలోనే తొలి 'త్రీడీ పోస్టాఫీస్' ప్రారంభం

దేశంలోనే తొలి త్రీడీ ప్రింటెడ్ పోస్టాఫీసు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్మించిన ఈ పోస్టాఫీస్ ను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడి కేంబ్రిడ్జ్ లేఅవుట్లో 1,021 చదరపు అడుగుల విస్తీర్ణంలో త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో కేవలం 45 రోజుల్లో పనులు పూర్తి చేయడం విశేషం. మద్రాస్ ఐఐటీ సహకారంతో ఎల్&టీ సంస్థ దీన్ని నిర్మించింది.

## ప్రపంచంలోనే ఎత్తయిన రహదారి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచంలోనే ఎత్తయిన ప్రదేశంలో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు రహదారి సంస్థ (బీఆర్వో) వెల్లడించింది. లికారు-మిగ్ లా-ఫుక్చే ప్రాంతాలను కలుపుతూ ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపింది. ప్రస్తుతం తూర్పు లదాఖ్ లోని ఉమ్లింగ్ లా పాస్ ప్రపంచంలోనే ఎత్తయిన ప్రదేశంలో ఉన్న మోటారబుల్ రోడ్ పేరు పొందింది. కాగా.. కొత్తగా బీఆర్వో చేపట్టబోయే రోడ్డు ఈ రికార్డును అధిగమిస్తుంది. సముద్ర మట్టం నుంచి 19,400 అడుగుల ఎత్తులో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు బీఆర్వో తెలిపింది. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కీలక చర్యలు చేపట్టింది.

## వారణాసిలో యూత్ 20 సమ్మిట్

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖల సంయుక్త ఆధ్వర్యంలో యూత్ 20 సమ్మిట్ 2023 ప్రారంభమైంది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసి వేదికగా ఆగస్టు 17న ప్రారంభమైన ఈ సమ్మిట్ నేటి (ఆగస్టు 20 వరకు కొనసాగనుంది.

## విశ్వకర్మ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విశ్వకర్మ పథకం ద్వారా చే తివృత్తుల వారికి రాయితీపై కేంద్రం రుణాలు మంజూరు చేయనుంది. గరిష్ఠంగా 5శాతం వడ్డీరేటుతో ఈ రుణాలు పొందొచ్చు. ఇందుకోసం రూ.13వేల కోట్లను కేంద్రం వెచించనుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. చేతివృత్తులు నేర్చుకోవాలనే వారి కోసం ఈ పథకం కింద 2 శిక్షణ కార్యక్రమాలను తీసుకురానుంది. శిక్షణ సమయంలో రోజుకు రూ.500 ఉపకార వేతనం కూడా ఇస్తుంది. ఆ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు.

## నెహ్రూ మెమోరియల్ పేరు మార్పు

భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరుతో ఢిల్లీలో ఉన్న మ్యూజియం లైబ్రరీ పేరు మారింది. 'నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ' (ఎన్ఎంఎంఎల్) పేరులో

'నెహ్రూ' పేరును తొలగిస్తూ.. 'పీఎం మ్యూజియం, లైబ్రరీ' (పీఎంఎంఎల్) అనే కొత్త పేరును కేంద్రం ఖరారు చేసింది. ఈ విషయాన్ని 'పీఎంఎంఎల్' వైస్ ఛైర్మన్ సూర్యప్రకాశ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. నెహ్రూ మ్యూజియంకు ఉపాధ్యక్షుడుగా ఉన్న రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో పేరు మార్పుపై నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ వెల్లడించింది.

## పీఎం ఈ-బస్ సేవ'కు కేబినెట్ ఆమోదం

'పీఎం ఈ-బస్ సేవ'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 169 నగరాల్లో పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ లో ఈ 10,000 ఈ-బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. గ్రీన్ అర్బన్ మొబిలిటీ ఇనిషియేటివ్స్ కింద 181 నగరాల్లో మౌలిక సదుపాయాలు అప్ గ్రేడ్ చేయనుంది. ఈ పథకం అంచనా రూ.57,613కోట్లు కాగా.. అందులో రూ.20,000 కోట్లు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. దీనివల్ల 45,000కు మందికిపైగా ప్రత్యక్ష ఉపాధి కల్పన సాధ్యమవుతుందని కేంద్రం పేర్కొంది.

## ఉచితంగా ఐవీఎఫ్ చికిత్స ఇవ్వనున్న గోవా

దేశంలోనే మొదటిసారి ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) చికిత్స ఉచితంగా ఇవ్వనున్న రాష్ట్రంగా గోవా నిలిచింది. సెప్టెంబర్ 1నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. ఈమేరకు ఆగస్టు 14న సహాయ పునరుత్పత్తి సాంకేతికత, ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్/ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. సహజంగా గర్భం దాల్చలేని జంటలకు ఈ ఐవీఎఫ్ చికిత్స తోడ్పడనుంది.

## డిజిటల్ ఇండియా ప్రాజెక్టు పొడిగింపు

డిజిటల్ ఇండియా ప్రాజెక్టును పొడిగించే ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం 2021-22 నుంచి 2025-26 మధ్య కాలానికి రూ.14,903 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీని కింద 6.25 లక్షల మంది ఐటీ నిపుణులకు నూతన నైపుణ్యాల్లో, 2.64 లక్షల మందికి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## శక్తిమంతమైన దేశీయ రివాల్వర్ 'ప్రబల్'

భారత్ తొలి లాంగ్ రేంజ్ రివాల్వర్ 'ప్రబల్ ' ను శుక్రవారం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అడ్వాన్స్ వెపన్స్ అండ్ ఎక్విప్మెంట్ ఇండియా దీన్ని తయారు చేసింది. 50 మీటర్ల లక్ష్యాన్ని ఛేదించేలా ఈ రివాల్వర్ ను రూపొందించారు. ఈ రివాల్వర్ బ్యారల్ పొడవు 76 మి.మీ., మొత్తం పొడవు 177.6 మి.మీ. తూటాలు లేకుండా తుపాకీ బరువు 700 గ్రాములు.

## ఫ్లక్ అంబాసిడర్‌గా కరీనా

బాలీవుడ్ నటి కరీనా కపూర్.. ప్రముఖ పండ్లు, కూరగాయల సంస్థ ఫ్లక్కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేందుకు ఒప్పందం చేసుకున్నారు. ఫ్లక్ 15 కంటే ఎక్కువ కేటగిరీల్లో 400 ఉత్పత్తులు అందజేస్తోంది. వీటిలో ఎసెన్షియల్, ఎక్సోటిక్స్, కట్స్ అడ్ మిక్స్ వంటివి ఉన్నాయి. ఈ సంస్థ 2021లో స్థాపితమైంది.

## అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల కోసం పోర్టల్

అన్ క్లెయిమ్ డిపాజిట్ల కోసం UDGAM పేరుతో ఆర్బీఐ ప్రత్యేక పోర్టల్ ప్రారంభించింది. ఇందులో ఏదైనా బ్యాంకులో క్లెయిమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లు ఉంటే తెలుసుకోవచ్చు. ఈ పోర్టల్ ద్వారా అన్ క్లెయిమ్ మొత్తాలను కావాలంటే తీసుకోవడం లేదా ఆయా ఖాతాలను పునరుద్ధరించుకోవడానికి వీలవుతుందని ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

## నౌకాదళంలోకి యుద్ధనౌక

'వింధ్యగిరి' భారత నౌకాదళ అమ్ములపొదిలోకి మరో అధునాతన స్వదేశీ యుద్ధనౌక ఐ ఐఎన్ఎస్ 'వింధ్యగిరి' చేరింది. కోల్కతాలోని హుగ్లీ నది తీరంలో ఈ నౌకను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భారత నావికాదళంలోకి ప్రవేశ పెట్టారు. ఈ నౌకను గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్సీఈ) సంస్థ నిర్మించింది. శత్రుదేశ రాడార్లకు చిక్కకుండా స్వదేశీ పరిజ్ఞానంతో ఏడు యుద్ధనౌకలను తయారు చేయాలని భారత నౌకాదళం ప్రారంభించిన 'ప్రాజెక్టు 17ఏ'లో వింధ్యగిరి ఆరో యుద్ధనౌక. ఈ నౌక 149 మీటర్ల పొడవు, 6,670 టన్నుల బరువు.

## భారత్ మందుల దిగుమతికి పాక్ సమ్మతి

భారత్ నుంచి దిగుమతి చేసుకోవడానికి పాకిస్థాన్ ఔషధ నియంత్రణ సంస్థ(డీఆర్ఏపీ) అనుమతి గురువారం ఇచ్చింది. క్యాన్సర్ నివారణ మందులు, వ్యాక్సిన్లతో సహా ఇతర ముఖ్యమైన ఔషధాలను ఆసుపత్రులతోపాటు పౌరులు కూడా భారత్ నుంచి దిగుమతి చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవని వెల్లడించింది. ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రజలకు అత్యంత అవసరమైన ఔషధాలకు కొరత ఏర్పడిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసింది.

## న్యాయ వ్యవస్థలో ప్రక్షాళన

బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న ఐపీసీ, సీఆర్పీసీ, సాక్ష్యాధార చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత

(బీఎన్ఎన్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా (బీఎస్) పేరుతో మూడు కొత్త బిల్లులను కేంద్రం ప్రతిపాదించింది. ఈమేరకు బిల్లులను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా లోక్ సభ లో ప్రవేశ పెట్టారు. ఐపీసీలో 511 సెక్షన్లు ఉండగా.. దాని స్థానంలో తీసుకొచ్చే బీఎన్ఎస్ 356 సెక్షన్లు మాత్రమే ఉంటాయి.

**బిల్లుల్లోని ముఖ్యాంశాలు**

1. మైనర్లపై అత్యాచారం చేస్తే ఉరిశిక్ష
2. గ్యాంగ్ రేపు 20 ఏళ్ల జైలు శిక్ష/యావజ్జీవం ఓటర్లను ప్రలోభ పెడితే ఏడాది జైలు
3. పిల్లలపై నేరాలకు పాల్పడితే పదేళ్ల జైలు, జరిమానా
4. ప్రమాదానికి కారణమై పారిపోతే.. పదేళ్ల శిక్ష

మూక దాడులకు ఏడేళ్ల జైలు

5. ఏడేళ్ల శిక్ష ఉండే కేసుల్లో ఫోరెన్సిక్ సాక్ష్యాలు ఉండాలి

ఎక్కడి నుంచైనా e-FIR నమోదు చేయొచ్చు

6. సెర్చ్ ఆపరేషన్ చేస్తే, సెర్చ్ వారంట్తో ఎవరి వద్దకైనా వెళ్తే.. వీడియోగ్రఫీ తప్పనిసరి
7. FIR నుంచి ఛార్జిషీట్ వరకు అన్నీ డిజిటలైజ్ చేయాలి

రాజద్రోహ సెక్షన్ పూర్తిగా రద్దు.

## ఢిల్లీ సర్వీసెస్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

వివాదాస్పద ఢిల్లీ సర్వీసెస్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఇది చట్టబద్ధంగా మారింది. ఢిల్లీ అధికారులపై నియంత్రణాధికారాలు కేంద్రానికి కల్పించేలా రూపొందించిన ఈ బిల్లును ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంతో పాటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు వ్యతిరేకించాయి. కానీ లోక్ సభ, రాజ్యసభలో కావాల్సిన మద్దతు లభించడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది.

**ఇవి కూడా తెలుసుకోండి**

ఢిల్లీ సర్వీసెస్ బిల్లు అంటే ఏమిటి? ఢిల్లీ సర్వీసెస్ బిల్లు ప్రకారం.. నేషనల్ క్యాపిటల్ టెరిటరీలోని అన్ని గ్రూప్ A, డానిక్స్ అధికారుల నియామకం, బదిలీ, పోస్టింగ్ లపై నియంత్రణ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నరికి వెళుతుంది.

## డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లుకి రాష్ట్రపతి ఆమోదం

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023ను ఆమోదించారు. ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్ సభలో బిల్లును ప్రవేశ పెట్టారు.

**ఇవి కూడా తెలుసుకోండి**

డేటా రక్షణ బిల్లు అంటే ఏమిటి?

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023.. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పౌరుల వ్యక్తిగత డేటాను ఎలా సేకరించి ఉపయోగించవచ్చనే దానిపై విధివిధానాలను నిర్దేశిస్తుంది. ఇది డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తుంది. ఈ బిల్లు ప్రకారం.. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.250 కోట్ల వరకు జరిమానా పడుతుంది.

## కేరళ పేరు 'కేరళం'గా మార్పు!

కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేరళ శాసనసభ బుధవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగ అధికరణ3 ప్రకారం తమ రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ కోరుతోందని పినరయి విజయన్ అన్నారు.

## మహిళలకు ఫ్రీ సెల్ ఫోన్.. మూడేళ్ల పాటు ఇంటర్నెట్ ఫ్రీ

డిజిటల్ సేవా యోజన పథకం కింద రాజస్థాన్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా స్మార్ట్ ఫోన్ ల, మూడేళ్లపాటు ఉచిత 4G ఇంటర్నెట్ అందించాలని నిర్ణయించింది. మొదటి విడతగా 1.9 లక్షల మంది మహిళలు ఒక్కొక్కరికి రూ.6,800 విలువైన స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద తొలి విడతలో ప్రముఖ మొబైల్ కంపెనీలైన రియల్మీ, రెడ్మీ ఫోన్లను అందించనున్నట్లు సమాచారం.

## 16.63లక్షల మంది పౌరసత్వం వదులుకున్నారు

గత పన్నెండేళ్లలో 16,63,440 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ వెల్లడించింది. 2014 నుంచి 2022 మధ్య కాలంలో 2,46,580 మంది భారతీయులు పాస్ పోర్ట్ లను సమర్పించినట్లు పేర్కొంది. కాగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 9,235 మంది, తెలంగాణ నుంచి 7,256 మంది ఉన్నారని తెలిపింది.

**ఇవి కూడా తెలుసుకోండి**

విదేశాంగశాఖ మంత్రి జైశంకర్

విదేశాంగశాఖ సహాయమంత్రులు – వి. మురళీధరన్, మీనాకాశి లేఖి, డా.రాజ్కుమార్ రంజన్ సింగ్

## ఎన్డీయే ప్రభుత్వంపై వీగిన అవిశ్వాసం

ఎన్డీయే ప్రభుత్వంపై పార్లమెంటులో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం లోక్ సభలో గురువారం వీగిపోయింది. తీర్మానంపై లోక్ సభ లో మూడు రోజులపాటు సుదీర్ఘ చర్చ జరిగింది. సభలో ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత తీర్మానంపై మూజువాణి

ఓటింగ్ జరిగింది. ఇందులో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

**అవిశ్వాస తీర్మానం అంటే ఏమిటి?**

అవిశ్వాస తీర్మానం అంటే అధికారంలో ఉన్న ప్రభుత్వం లేదా మంత్రివర్గం.. అనర్హులంటూ మిగిలిన సభ్యులు ప్రవేశపెట్టే తీర్మానం. సింపుల్ గా చెప్పాలంటే.. ఎన్నికైన ప్రభుత్వం మీద పార్లమెంటుకు విశ్వాసం లేదని చెప్పే తీర్మానం.

ఈ అవిశ్వాస తీర్మానంలో భాగంగా సభ్యులంతా ఓట్లు వేస్తారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మెజారిటీ ఓట్లు సదరు ప్రభుత్వం కూలిపోతుంది. లేకపోతే అవిశ్వాసం వీగిపోయినట్లు లెక్క.

**అవిశ్వాస తీర్మానం గురించి రాజ్యాంగంలో ఉందా?**

రాజ్యాంగంలో అవిశ్వాస తీర్మానం గురించి ఎక్కడా రాయలేదు. కాకపోతే.. మంత్రి మండలి సమష్టిగా లోక్‌సభకు బాధ్యత వహిస్తుందని 75వ అధికరణ అంటోంది. అంటే ప్రధానమంత్రి, మంత్రి మండలి కొనసాగాలంటే లోక్ సభలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉండాలని దీని అర్థం.

**అవిశ్వాస తీర్మానం ఎవరు పెట్టవచ్చు?**

దేశంలో ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగే సభలో (లోక్ సభ/అసెంబ్లీ/శాసనమండలి) లో మాత్రమే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టవచ్చు. లోక్ సభ కార్యకలాపాల నియమావళిలోని 198వ నిబంధన అవిశ్వాస తీర్మానం విధివిధానాలను నిర్దేశిస్తోంది. ఈ ప్రకారం లోక్ సభ సభ్యులు రాతపూర్వకంగా అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వవచ్చు. ఆ అవిశ్వాస తీర్మానం నోటీసు సరైన పద్ధతిలో ఉందని లోక్ సభ స్పీకర్ భావిస్తే దానిని సభలో చదివి, చర్చ చేపట్టడానికి మద్దతు ఇచ్చేవారందరూ నిలబడాలని కోరతారు.

## సింహాలను ట్రాక్ చేయడానికి 'సిన్హ్ సుచ్నా' యాప్

ఆగస్టు 10న ప్రపంచ సింహాల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ 'సిన్హ్ సుచ్నా' అనే కొత్త మొబైల్ అప్లికేషన్ ను ప్రవేశ పెట్టారు. గుజరాత్ లోని గాంధీనగర్ లో జరిగిన ఈ పైలట్ ప్రాజెక్టు ఆధునిక వన్యప్రాణుల సంరక్షణ దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని, సింహాల కదలికలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలు కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు.

## మినిమం బ్యాలెన్స్ ఛార్జీలు రూ.21వేల కోట్లు

బ్యాంకు అకౌంట్లలో మినిమం బ్యాలెన్స్ లేని కారణంగా రూ.21,000 కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. ప్రభుత్వ బ్యాంకులతో పాటు HDFC బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ, IDBI బ్యాంకులు ఇందులో ఉన్నాయని పేర్కొంది. ఏటీఎం లావాదేవీల కోసం రూ.8,000 కోట్లు, ఎస్సెమ్మెస్ సేవలు అందిస్తున్నందుకు రూ.6,000 కోట్లు సేకరించినట్లు అందులో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ఐదు ప్రధాన ప్రైవేట్ బ్యాంకులు కస్టమర్ల నుంచి వసూలు చేసిన సొమ్ము వివరాలను వెల్లడించింది. 2018 నుంచి ఇప్పటి వరకు రూ.35,000 కోట్లకు పైగా ఛార్జీలు వసూలు చేసినట్లు అందులో తెలిపింది.

## ఆన్లైన్ గేమింగ్, కేసినోలపై 28% GST

ఆన్లైన్ గేమింగ్, కేసినోలు, గుర్రపు పందేల క్లబ్బుల్లో వేసే బెట్టింగ్ పై 28% శాతం పన్ను విధిస్తూ, జీఎస్టీ చట్టాల్లో చేసిన సవరణలకు పార్లమెంటు శుక్రవారం ఆమోదముద్ర వేసింది. దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆఫ్షోర్ ఇ-గేమింగ్ సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి కానుంది. జీఎస్టి రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపు నిబంధనలను పాటించని ఆధార్ ప్లాట్ఫామ్స్ స్తంభించనున్నాయి. దీంతో పాటు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన సెంట్రల్ జీఎస్టి (సవరణ) బిల్లు-2023, ఇంటిగ్రేటెడ్ జీఎస్టి (సవరణ) బిల్లు-2023 కాస్తా చట్టాలుగా మారాయి.

## జనన, మరణ నమోదు బిల్లు-2023కు ఆమోదం

జనన, మరణ నమోదు (సవరణ) బిల్లు-2023ను లోక్సభ మంగళవారం ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం.. విద్యా సంస్థల్లో ప్రవేశానికి, డ్రైవింగ్ లైసెన్స్ జారీకి, ఓటరు జాబితా తయారీకి, ఆధార్ నంబరు కోసం, మ్యారేజ్ రిజిస్టర్ చేయించుకోవడానికి, ప్రభుత్వ ఉద్యోగంలో చేరడానికి ఒక్క జనన ధ్రువీకరణ పత్రం ఉంటే సరిపోతుంది. ఈ బిల్లు ద్వారా జాతీయ, రాష్ట్ర స్థాయిలో జనన, మరణ డేటాబేస్ ను తయారు చేయవచ్చు. ఇది పౌర సేవలకు, సామాజిక పథకాలకు, డిజిటల్ రిజిస్ట్రేషన్లకు ఉపయోగపడుతుంది. పాస్పోర్టు జారీకి కూడా ఈ జనన ధ్రువీకరణ పత్రం సరిపోతుంది.

## ట్యాక్సీ బుకింగ్ యాప్ను ప్రారంభించనున్న కర్ణాటక ప్రభుత్వం

ఉబర్, ఓలా వంటి ప్రైవేట్ క్యాబ్ అగ్రిగేటర్ల తరహాలో ఆటోరిక్షా, ట్యాక్సీ బుకింగ్ యాప్ని అభివృద్ధి చేయాలని కర్ణాటక రవాణాశాఖ యోచిస్తోందని మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. ఆటోరిక్షా డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు అధిక కమీషన్ల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున.. యాప్ అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యూనియన్లతో సమావేశం నిర్వహించిన రెడ్డి తెలిపారు.

## రాజస్థాన్ లో 19 కొత్త జిల్లాలు

రాష్ట్రంలో 19 కొత్త జిల్లాలు, మూడు కొత్త డివిజన్లను ఏర్పాటు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీ ప్రతిపాదనకు రాజస్థాన్ కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. రాజస్థాన్ లో ఇప్పుడు 50 జిల్లాలు ఉంటాయని అడిషనల్ చీఫ్ సెక్రటరీ (రెవెన్యూ) అపర్ణ అరోరా తెలిపారు. కొత్త జిల్లాల్లో జైపూర్ నార్త్, జైపూర్ సౌత్, జోధ్ పూర్ ఈస్ట్, జోధ్పూర్ వెస్ట్, అనుపథ్, డూడు, కేక్రి, ఖైరాల్, ఫలోడి, బలోత్రా ఉన్నాయి.

## యూరియా గోల్డ్ ప్రారంభించిన ప్రధాని మోదీ

రాజస్థాన్ లో ప్రధాని మోదీ తన పర్యటన సందర్భంగా నేల నాణ్యతను మెరుగుపరచడానికి, రైతుల ఖర్చులను తగ్గించడంలో సహాయపడే సల్ఫర్ తో పూసిన యూరియా గోల్డ్ అనే కొత్త రకం యూరియాను ప్రారంభించారు. దేశంలోని రైతులకు రూ.226కి యూరియా బస్తా లభిస్తుందని అన్నారు. ఇది పాకిస్థాన్ లో సుమారు రూ.800కు, బంగ్లాదేశ్ లో రూ.720, చైనాలో రూ.2100 ధర ఉందని పేర్కొన్నారు.

## బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా

కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బొంబాయి హైకోర్టు నాగ్పూర్ ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ దేవ్ శుక్రవారం ప్రకటించారు. కోర్టు గదిలోనే ఆయన ఈ ప్రకటన చేయడంతో న్యాయవాదులు, ఇతర సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు. అయితే, తనను బదిలీ చేస్తున్నారన్న సమాచారంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని న్యాయమూర్తి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.

## ల్యాప్ ట్యాప్ లపై ఎదిగుమతులపై ఆంక్షలు

విదేశాల నుంచి ల్యాప్ టాప్ లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై ఆంక్షలు విధిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా లోకల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్కు ఊతమిచ్చేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతులు పెరుగుతుండటం కూడా ఓ కారణమని అంటున్నారు. కాగా.. ఇండియాలో ఉత్పత్తి యూనిట్లు లేని ప్రముఖ ల్యాప్టాప్ కంపెనీలు ఇక్కడ తమ యూనిట్లు నెలకొల్పే విధంగా ఆలోచన చేస్తాయని అభిప్రాయపడుతున్నారు.

## ఎన్ఎండీసీకి కొత్త లోగో

దేశంలోనే ఇనుప ఖనిజ ఉత్పత్తిలో అతిపెద్ద సంస్థ ఎన్ఎండీసీ కొత్త లోగోను ఆవిష్కరించింది. సంస్థ సీఎండీ అమితవ ముఖర్జీ, ఉక్కు శాఖ సెక్రటరీ నాగేంద్రనాథ్ సిన్హాతో కలిసి కేంద్ర ఉక్కు శాఖ మంత్రి ఈ లోగోను విడుదల చేశారు. 2 వరుస ఆర్థిక సంవత్సరాల్లో 40 మిలియన్ టన్నుల రికార్డు ఉత్పత్తిని సాధించిన నేపథ్యంలో, భవిష్యత్ వృద్ధికి సూచికగా దీన్ని రూపొందించినట్లు సంస్థ సీఎండీ అమితవ ముఖర్జీ పేర్కొన్నారు. దేశం సాధిస్తున్న ప్రగతిని ఇది గుర్తు చేస్తోందన్నారు.

**ఇవి కూడా తెలుసుకోండి**

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా.

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ56

పీఎస్ఎల్వీ సీ-56 ఉపగ్రహ వాహకనౌక జూలై 30న ఉదయం 6.31 గంటలకు విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ఏడాదిలో ఇస్రో 3వ వాణిజ్య విజయం సాధించినట్లయింది. ఇస్రో, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా తిరుపతి జిల్లా సతీస్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం చేశాయి. కాగా.. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్లో చేపట్టిన 58 ప్రయోగాల్లో ఇది 56వ విజయం కావడం గమనార్హం. దీని ద్వారా సింగపూర్ కు చెందిన ఏడు ఉపగ్రహాలను భూమికి 535 కిలోమీటర్ల ఎత్తులోని నియో ఆర్బిట్లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు.

## HRCకి ఆస్తి వివాదాల్లో జోక్యం చేసుకునే పరిధి లేదు

ఆస్తి వివాదాల్లో జోక్యం చేసుకునే పరిధి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (HRC) కి లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఓ విల్లాకు సంబంధించిన కేసులో.. ఓ వ్యక్తి HRC ఆశ్రయించారు. ఈ విషయంలో HRC ఉత్తర్వులు కూడా జారీ చేసింది. కాగా.. దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్

**ఇవి కూడా తెలుసుకోండి**

ధర్మాసనం అంటే.. కొందరు న్యాయమూర్తులు కలిసి ఉండే బృందం. ఉదాహరణకు ఏదైనా కేసును విచారించేందుకు ప్రధాన న్యాయమూర్తితో పాటు మరికొందరు న్యాయమూర్తులు కూడా కలిసి ఉంటారు. దీన్నే కోర్టు ధర్మాసనం అంటారు.

## జ్ఞానవాపి మసీదులో సర్వే కొనసాగించొచ్చు

వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో సర్వే చేయడానికి భారత పురావస్తు శాఖకు అలహాబాద్ హైకోర్ట్ అనుమతి ఇచ్చింది. ఈ విషయంలో ఇంతకుముందు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. తీర్పు అనంతరం హిందువుల తరఫు న్యాయవాది విష్ణుశంకర్ జైన్ మాట్లాడుతూ.. సర్వే వెంటనే అమలులోకి వస్తుందని చెప్పారు. దీనిపై ముస్లింల పక్షం కనుక సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తాము కూడా వెళ్తామని ఆయన అన్నారు.

## 18ఏళ్ల లోపు సహజీవనం చట్ట విరుద్ధం

18 ఏళ్ల లోపు ఉన్న వారు సహజీవనం చేయడం చట్ట విరుద్ధమని అలహాబాద్ హైకోర్టు తెలిపింది. సహజీవనాన్ని కూడా వివాహపరమైన బంధంగా గుర్తించేందుకు కొన్ని పరిమితులు ఉన్నాయని కోర్టు తెలిపింది. లివ్ ఇన్ రిలేషన్షిప్ ఉన్న ఇద్దరు వ్యక్తుల్లో ఒక్కరైనా మైనర్ ఉంటే అది అనైతికమని వెల్లడించింది. ఓ మైనర్.. మేజర్ తో సహజీవనం చేస్తూ.. చట్టం నుంచి రక్షణ పొందలేరని, వారు చేసే పని చట్టపరమైంది కాదని జస్టిస్ వివేక్ కుమార్ బిర్లా, జస్టిస్ రాజేంద్ర కుమార్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎ స్పష్టం చేసింది.

## రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్షపై సుప్రీంకోర్టు స్టే

పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గుజరాత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించింది. సూరత్ కోర్టు ఆయనకు 2ఏళ్ల జైలు శిక్ష విధించగా, ఆయన దాన్ని గుజరాత్ హైకోర్టులో సవాల్ చేశారు. గుజరాత్ హైకోర్టు కూడా సూరత్ కోర్టు విధించిన శిక్షను సమర్ధిస్తూ రాహుల్ పిటిషన్ ను కొట్టివేసింది. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టునుఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు జైలు శిక్షపై స్టే విధించింది. దీంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణకు మార్గం సగమం అయింది.

## దేశంలోనే తొలిసారి అల్పాహార పథకం

దేశంలోనే తొలిసారి అల్పాహార పథకం తీసుకొచ్చిన రాష్ట్రంగా తమిళనాడు నిలిచింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. దీంతో ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందించనుంది.

## ఇకనుంచి ఏడాదికి 2సార్లు పరీక్షలు

CBSE బోర్డు పరీక్షలను ఏడాదిలో 2సార్లు నిర్వహించే విధంగా నేషనల్ కరికులమ్ ఫ్రేమ్వర్క్ను కేంద్ర విద్యాశాఖ రూపొందించింది. 11, 12 తరగతులు విద్యార్థులు తప్పనిసరి రెండు భాషలు కచ్చితంగా అభ్యసించాలని, అందులో ఒక భారతీయ భాష ఉండాలని విద్యాశాఖ పేర్కొంది. 2024 విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలను ఈ విధానానికి అనుగుణంగా రూపొందిస్తామని వెల్లడించింది.

## లీటరు వాటర్ బాటిళ్లపై నిషేధం

లీటరు లోపు ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకంపై అస్సాం ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అస్సాం ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి ఈ నిషేధం అమలులోకి రానుంది.

## ఉత్తమ ఆకర్షణీయ నగరం ఇండోర్

ఇండియా స్మార్ట్ సిటీ–2022 జాబితాలో మధ్యప్రదేశ్లోని ఇండోర్ మొదటి స్థానంలో నిలిచింది. నగరాలను ఆకర్షణీయంగా ఉంచేందుకు కేంద్రప్రభుత్వం స్మార్ట్ సిటీ అవార్డులను 2015 జూన్ 25న ప్రారంభించింది. రెండో స్థానంలో సూరత్, మూడో స్థానంలో ఆగ్రా ఉన్నాయి. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా మొత్తం 845 నామినేషన్లు అందాయి.

## ఇండియాలో మొట్టమొదటి AI స్కూల్

కేరళ రాజధాని తిరువనంతపురంలో దేశంలోనే మొట్టమొదటి AI స్కూల్ గా శాంతిగిరి విద్యాభవన్న మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆగస్టు 22న ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు. ఇందులో టీచర్లకు బదులు చాట్‌పీటీ ద్వారా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జీఎస్టీ ఎగవేత నిరోధానికి 'మేరా బిల్ మేరా అధికార్'

అధికార్' పేరుతో సరికొత్త జీఎస్టీ ఎగవేతను నిరోధించే చర్యల్లో భాగంగా కేంద్రం త్వరలోనే 'మేరా బిల్ మేరా ఇన్ వాయిస్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించనుంది. ఈ రివార్డు స్కీమ్ కస్టమర్లు రూ. 10 వేల నుంచి కోటి వరకు నగదు బహుమతి పొందే అవకాశం ఉంటుంది. వినియోగదారులు రశీదు అడగడాన్ని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది.

## కార్లకు సేఫ్టీ రేటింగ్ అక్టోబర్ నుంచి అమలు

ప్రయాణాల సమయంలో ప్రజల సంరక్షణ గురించి భారత్ ఎన్ క్యాప్ (భారత్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్) విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. కార్లలో ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను పరీక్షించి సేఫ్టీ రేటింగ్ ఇచ్చే ఈ కొత్త విధానం అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా భద్రత పరీక్షలు నిర్వహించి రేటింగ్ ఇస్తామని పేర్కొన్నారు. వినియోగదారులకు సురక్షితమైన కార్లను అందించడంతో పాటు రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే భారత్ ఎన్ క్యాప్ తీసుకొచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## చంద్రయాన్-3 సక్సెస్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైంది. జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్ 3.. ఆగస్టు 23న సాయంత్రం 06.04గంటలకు చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండర్, రోవర్ సేఫ్ ల్యాండ్ సాధ్యమైంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుమోపిన తొలి దేశంగా భారత్ సాయంత్రం చరిత్ర సృష్టించింది. చంద్రయాన్-3 ల్యాండర్ (విక్రమ్) నుంచి రోవర్ (ప్రజ్ఞాన్) బయటకు వచ్చింది. అంతేకాదు..చంద్రుడి ఉపరితలంపై కొన్ని దృశ్యాలను కూడా చిత్రీకరించి.. ఇస్రోకి చేరవేసింది.

**చంద్రయాన్-3 ముఖ్యాంశాలు**

చంద్రయాన్-3 ల్యాండయిన రోజు.. ఆగస్ట్ 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారు. చంద్రయాన్-3 ల్యాండ్ అయిన ప్రదేశానికి 'శివశక్తి' అని పేరు పెట్టారు. ఆగస్ట్ 23న చంద్రయాన్-3 లైవ్ వీడియోను ఇస్రో అఫిషియల్ యూట్యూబ్ ఛానెల్ లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వగా.. యూట్యూబ్లో ప్రపంచంలోనే అత్యధిక మంది చూసిన లైవ్ వీడియోగా అది రికార్డ్ సృష్టించింది. 80 లక్షల మంది వీక్షించారు.ప్రారంభిస్తున్నట్లు

## భూమి నుంచి దూరం జరుగుతున్న చందమామ

భూభ్రమణ శక్తి కారణంగా చంద్రుడు మన నుంచి క్రమంగా దూరం జరుగుతున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రతి ఏటా 3.78 సెంటీమీటర్ల మేర భూమికి దూరంగా వెళుతోందని వెల్లడించారు. చందమామ ఏర్పడినప్పుడు ఇప్పటితో పోలిస్తే 10 రెట్లు దగ్గరగా ఉండేదట. ప్రస్తుతం చంద్రుడు భూమికి దూరంగా వెళుతుండటంతో కొన్ని లక్షల ఏళ్ల తర్వాత భూమి మీదున్నవాళ్లు సంపూర్ణ చంద్రగ్రహణాన్ని చూడలేరని శాస్త్రవేత్తలు అభిప్రాయడుతున్నారు.

## తేజస్ ప్రయోగం విజయవంతం

ఇండిజినస్ పద్ధతిలో తయారైన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ను ఆగస్టు 24న గోవా తీరంలో విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగాన్ని ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ(ఏడీఏ), రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్డీవో), హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)లకు చెందిన డైరెక్టర్, శాస్త్రవేత్తలు సహా పలువురు సైనికాధికారులు పర్యవేక్షించారు. ఇది బియాండ్ విజువల్ రేంజ్ (బీవీఆర్)లోని లక్ష్య ఛేదనకు రూపొందించినది.

## యథాతథంగా కీలక వడ్డీరేట్లు

కీలక రేట్లను ఆర్బీఐ యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. గత జూన్ సమావేశంలోనూ రెపోరేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5 శాతంగా కొనసాగించారు. వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం వరుసగా ఇది మూడోసారి.

## 5జీ టెస్ట్ బెడ్ కోసం ఐఐటీ చెన్నైతో ఇరిసెట్ ఒప్పందం

హైదరాబాద్ లో 5జీ టెస్ట్ బెడ్ ఏర్పాటు చేసే విషయంలో ఐఐటీ చెన్నైతో రైల్వే శాఖ పరిధిలోని ఇరిసెట్ ఒప్పందం కుదుర్చుకుంది. రైల్వే నిర్వహణ మెరుగుపరచడంతో పాటు భద్రతకు సంబంధించిన అంశాల్లో 5జీ వినియోగించనున్నారు.

## 5జీ టెస్ట్ బెడ్ కోసం ఐఐటీ చెన్నైతో ఇరిసెట్ ఒప్పందం

ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 88వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జాబితాలో ఇండియన్ ఆయిల్(94), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(107), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (158), భారత్ పెట్రోలియం(233), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(235) సహా 8 భారతీయ కంపెనీలు ఉన్నాయి. ఈ జాబితాలో టాటా మోటార్స్ (337), రాజేశ్ ఎక్స్ పోర్ట్స్ (353) ఉన్నాయి.

**ఇవి కూడా తెలుసుకోండి**

ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితాలో.. టాప్ 5 కంపెనీలుగా వాల్మార్ట్, సౌదీ ఆరాంకో, స్టేట్ గ్రిడ్, అమెజాన్ చైనా నేషనల్ పెట్రోలియం నిలిచాయి.

## ఎంఏ సిలబస్‌లో బీజేపీ చరిత్ర

విద్యార్థులకు పాఠ్యాంశాల సిలబస్‌లో బీజేపీ చరిత్రను చేర్చేందుకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్ యూనివర్సిటీ నిర్ణయం తీసుకొన్నది. మాస్టర్స్ ఇన్ ఆర్ట్(ఎంఏ) కోర్సు నాలుగో సెమిస్టర్‌లో బీజేపీ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చనున్నట్టు వర్సిటీ తాజాగా ప్రకటించింది. రామజన్మ భూమి ఉద్యమం చరిత్రను బోధిస్తామని తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ చరిత్రను తొలగించి, దాని స్థానంలో ప్రాంతీయ పార్టీల చరిత్రలను చేర్చనున్నట్టు పేర్కొన్నది. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనలకు యూనివర్సిటీ హిస్టరీ డిపార్ట్‌మెంట్ బోర్డ్ ఆఫ్ ప్రాక్టీస్ ఆమోదం తెలిపింది.

## 43 రోజుల్లో కొత్త పోస్టాఫీసు కట్టేశారు

మన దేశంలో తొలి త్రీడీ ప్రింటెడ్ పోస్టాఫీస్ అందుబాటులోకి వచ్చింది. రోబోటిక్ సాయంతో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ

ఆధారంగా బెంగళూర్ లో నిర్మించిన ఈ బిల్డింగ్ ను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. ఈ బిల్డింగ్ ను 1,021 చదరపు అడుగుల్లో కేవలం 43 రోజుల్లో నిర్మించారు. సాధారణంగా మనుషులతో కడితే 6 నుంచి 8 నెలలు పడుతుంది త్రిడి టెక్నాలజీతో అల్సూర్ బజార్ పోస్టాఫీస్ ను ఎల్ అండ్ టీ కంపెనీ నిర్మించింది. రూ. 23 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు.

## యాక్సిస్ బ్యాంక్‌పై 40 లక్షల ఫైన్

తమకు చెప్పకుండా సీఎస్‌సీ ఈ-గవర్నెన్స్‌లో వాటాలు కొన్నందుకు యాక్సిస్ బ్యాంక్‌పై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్? ఇండియా (సీసీఐ) రూ. 40లక్షల ఫైన్ వేసింది. సీఎస్‌సీ ఈ%--%గవర్నెన్స్‌లో 9.91 శాతం వాటాను యాక్సిస్ బ్యాంక్ నవంబర్ 2020 లో పూర్తి చేసింది. ఈ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి సీసీఐకి బ్యాంక్ తెలియజేయాల్సి ఉంది. కానీ చేయకపోవడంతో తాజాగా ఫైన్ వేశామని ఈ రెగ్యులేటరీ సంస్థ ప్రకటించింది.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీనగర్ తులిప్ గార్డెన్

భూతల స్వర్గం కశ్మీర్ కు మరో అందం శ్రీనగర్ లో ఉన్న ఇందిరా గాంధీ స్మారక తులిప్ గార్డెన్ . తాజాగా ఈ గార్డెన్ అరుదైన ఘనత సాధించింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది. జమ్ము కాశ్మీర్‌లోని ప్రముఖ ఇందిరాగాంధీ స్మారక తులిప్ గార్డెన్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ఆసియాలోనే అతి పెద్ద గార్డెన్‌గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)లో చోటు దక్కించుకుంది. 68 రకాలతో దాదాపు 1.5 మిలియన్ల తులిప్ పుష్పాలతో ఉండే గార్డెన్ అరుదైన ఘనత సాధించినట్లు కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి వెల్లడించారు. తులిప్ గార్డెన్ శ్రీనగర్‌లోని దాల్ సరస్సు, జబర్వాన్ పర్వత శ్రేణుల దిగువన దాదాపు 30 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా చాలా తులిప్ గార్డెన్స్ ఉన్నప్పటికీ ఆసియాలో ఇదే అతి పెద్దది. కశ్మీర్‌లో పర్యాటకాన్ని, ఫ్లోరికల్చర్‌ను అభివృద్ధి చేసేందుకు 2007లో ఈ పార్క్‌ను ప్రారంభించారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో వైఎస్ షర్మిల

వైఎస్?ఆర్?టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇండియన్? బుక్? ఆఫ్? రికార్డ్స్?లో చోటు దక్కించుకున్నారు. ఆమె చేసిన పాదయాత్రకు ఈ అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణలో 2021 అక్టోబర్? 20 నుంచి చేవెళ్ల నుంచి పాదయాత్ర మొదలుపెట్టిన వైఎస్? షర్మిల దాదాపు ఏడాదిన్నరపాటు కొనసాగించింది. మొత్తంగా 3,800 కిలోమీటర్ల దూరం నడిచిన తొలి మహిళగా ఆమె రికార్డు నెలకొల్పింది. ఈ సందర్భంగా ఇండియన్? బుక్?ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఆగస్టు 15న షర్మిలను అభినందించి అవార్డు అందజేశారు.

# ముఖ్యమైన రోజులు

## ఆగష్టు 1 - జాతీయ పర్వతారోహణ దినోత్సవం

ప్రతి సంవత్సరం ఆగస్టు 1న యునైటెడ్ స్టేట్స్‌లో నేషనల్ మౌంటైన్ క్లైంబింగ్ డేని జరుపుకుంటారు. న్యూయార్క్‌లోని అడిరోండాక్ పర్వతాల యొక్క మొత్తం 46 శిఖరాలను విజయవంతంగా అధిరోహించిన బాబీ మాథ్యూస్ మరియు అతని స్నేహితుడు జోష్ మాడిగన్‌లను సన్మానించడానికి 2015లో ఈ రోజు స్థాపించబడింది. వీరిద్దరూ ఆగస్ట్ 1, 2015న వైట్‌ఫేస్ మౌంటైన్ చివరి శిఖరాన్ని చేరుకున్నారు. నేషనల్ మౌంటైన్ క్లైంబింగ్ డే అనేది పర్వతారోహణలో ఎదురయ్యే సవాళ్లు మరియు రివార్డ్‌లను జరుపుకునే రోజు. పర్వత పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ మరియు పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి కూడా ఇది ఒక రోజు.

## 1-7 ఆగస్టు - ప్రపంచ తల్లిపాలను ఇచ్చే వారం

ఆగస్టు 1–7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాలను ఇచ్చే వారం, తల్లి పాలివ్వడాన్ని ప్రోత్సహించడానికి మరియు పిల్లలు, తల్లులు మరియు కుటుంబాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రపంచ వార్షిక ఆచారం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మరియు యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (UNICEF) ద్వారా ఈ వారం సమన్వయం చేయబడింది.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులు మరియు శిశువులు ఇద్దరికీ చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇన్‌ఫెక్షన్లు, అలర్జీలు మరియు ఉబ్బసం నుండి శిశువులను రక్షించడానికి తల్లిపాలు సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన పెరుగుదల మరియు అభివృద్ధిని ప్రోత్సహించడానికి కూడా సహాయపడుతుంది. తల్లులకు, తల్లి పాలివ్వడం ప్రసవానంతర డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు గర్భధారణ తర్వాత బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

## ఆగస్ట్ 6 - హిరోషిమా డే

రెండవ ప్రపంచ యుద్ధం ముగింపులో 1945లో జపాన్‌లోని హిరోషిమాపై అణుబాంబు దాడి చేసిన జ్ఞాపకార్థం ఆగస్టు 6న హిరోషిమా దినోత్సవాన్ని జరుపుకుంటారు . ఆగష్టు 6, 1945 న జపాన్‌లోని హిరోషిమా పట్టణంపై యునైటెడ్ స్టేట్స్ "లిటిల్ బాయ్" అనే అణు బాంబును జారవిడిచినప్పుడు ఈ భయంకరమైన సంఘటన జరిగింది . 2023 ప్రపంచంలో మొట్టమొదటి అణు బాంబు దాడికి 78వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది. జపాన్‌లోని హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్‌లో జరుపుకునే రోజు, అణు యుద్ధాల ప్రభావాలను హైలైట్ చేస్తుంది, చంపబడిన వారికి గౌరవం ఇస్తుంది, అణు వ్యాప్తిని నిరుత్సాహపరుస్తుంది మరియు ప్రపంచ శాంతిని ప్రోత్సహిస్తుంది.

## ఆగస్టు 6 (ఆగస్టు మొదటి ఆదివారం) - ఫ్రెండ్‌షిప్ డే

ఫ్రెండ్‌షిప్ డే ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు మరియు 2021లో ఆగస్ట్ 6న వస్తుంది. 1935లో, USలో స్నేహితుల గౌరవార్థం ఒక రోజును అంకితం చేసే సంప్రదాయం ప్రారంభమైంది. క్రమంగా ఫ్రెండ్‌షిప్ డే జనాదరణ పొందింది మరియు భారతదేశంతో సహా వివిధ దేశాలు కూడా ఈ రోజును జరుపుకుంటాయి.

## ఆగస్టు 7 - జాతీయ చేనేత దినోత్సవం

దేశంలోని చేనేత కార్మికులను సత్కరించడానికి మరియు జరుపుకోవడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు సాంప్రదాయ చేనేత వస్త్రాల యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు హస్తకళను హైలైట్ చేస్తుంది. దేశం యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని పరిరక్షించడంలో మరియు అనేక మంది కళాకారులకు జీవనోపాధిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న చేనేత పరిశ్రమను ప్రోత్సహించడం మరియు మద్దతు ఇవ్వడం ఈ వేడుకల లక్ష్యం. ఈ రోజున, చేనేత ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడం మరియు భారతదేశ వస్త్ర వారసత్వానికి గణనీయంగా దోహదపడే నేత కార్మికుల నైపుణ్యాలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు మరియు కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

## ఆగస్టు 8 - క్విట్ ఇండియా ఉద్యమ దినం

మహాత్మా గాంధీ 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పాటిస్తారు. ఆగస్ట్ ఉద్యమం లేదా ఆగస్టు క్రాంతి అని కూడా పిలుస్తారు, ఇది రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ముఖ్యమైన శాసనోల్లంఘన ఉద్యమం. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, మహాత్మా గాంధీ

భారతీయ ప్రజలకు "డూ ఆర్ డై" అనే ప్రసిద్ధ పిలుపునిచ్చాడు, బ్రిటిష్ పాలన నుండి పూర్తి స్వాతంత్ర్యం కావాలని వారిని కోరారు. ఈ ఉద్యమం ప్రజలను సమీకరించడం మరియు స్వేచ్ఛను సాధించడానికి అహింసా ప్రతిఘటనను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ రోజున, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకోవడానికి మరియు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించడానికి భారతదేశం అంతటా వివిధ కార్యక్రమాలు మరియు కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇది స్వేచ్ఛ మరియు స్వయం పాలన కోసం వారి అన్వేషణలో భారతీయ ప్రజల సామూహిక బలం మరియు సంకల్పాన్ని గుర్తు చేస్తుంది. 1885 నుండి 1947 వరకు భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క కార్యక్రమం.

### ఆగస్ట్ 9 - నాగసాకి డే

జపాన్‌పై యునైటెడ్ స్టేట్స్ వేసిన రెండవ అణు బాంబు ఫ్యాట్ మ్యాన్, ఇది ఆగస్ట్ 9, 1945న నాగసాకిపై వేయబడింది. ఈ బాంబును మేజర్ చార్లెస్ స్వీనీ నేతృత్వంలోని B-29 బాంబర్ బోక్స్‌కార్ జారవిడిచింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:02 గంటలకు నాగసాకిపై బాంబు పేలి 80,000 మంది తక్షణమే మరణించారు మరియు తరువాతి నెలల్లో రేడియేషన్ ప్రభావంతో మరో 35,000 మంది మరణించారు. ఫ్యాట్ మ్యాన్ అనేది ప్లూటోనియం ఇంప్లోషన్ బాంబు, మరియు ఇది హిరోషిమాపై వేసిన యురేనియం బాంబు కంటే చాలా శక్తివంతమైనది. ఫ్యాట్ మ్యాన్ నుండి పేలుడు 21 కిలోటన్నుల TNTకి సమానం, ఇది హిరోషిమా బాంబు కంటే 13 రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నాగసాకిపై బాంబు దాడి యుద్ధంలో ఒక మలుపు. జపాన్ ప్రభుత్వం ఇప్పటికే లొంగిపోవడాన్ని పరిశీలిస్తోంది, కాని నాగసాకిపై బాంబు దాడి వారు యుద్ధాన్ని కొనసాగించలేరని వారిని ఒప్పించింది. ఆగష్టు 15, 1945 న, జపాన్ మిత్రరాజ్యాలకు లొంగిపోయింది.

హిరోషిమా మరియు నాగసాకిపై అణు బాంబు దాడులు ఒక భయంకరమైన సంఘటన, మరియు అవి అణ్వాయుధాల విధ్వంసక శక్తిని గుర్తు చేస్తాయి. అయినప్పటికీ, వారు పసిఫిక్‌లో యుద్ధాన్ని ముగించడంలో కూడా పాత్ర పోషించారు మరియు వారు లెక్కలేనన్ని ప్రాణాలను రక్షించడంలో సహాయపడ్డారు.

### ఆగష్టు 9 - ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం

స్థానిక ప్రజల హక్కుల రక్షణ మరియు ప్రచారంపై UN యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవాన్ని ఆగష్టు 9 న జరుపుకుంటారు.

### ఆగష్టు 10 - ప్రపంచ సింహాల దినోత్సవం

ఇది ఏటా ఆగష్టు 10న ఆచరిస్తారు. సింహాలు మరియు వాటి పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు అవగాహన కల్పించడం దీని లక్ష్యం.

### ఆగష్టు 10 - ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం

శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా పని చేసే సంప్రదాయేతర ఇంధన వనరుల గురించి అవగాహన కల్పించేందుకు ఆగస్ట్ 10న ఇది గమనించబడింది.

### ఆగష్టు 12 - అంతర్జాతీయ యువజన దినోత్సవం

సమాజంలో యువత అభివృద్ధి మరియు రక్షణపై దృష్టి సారించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఆగష్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### ఆగష్టు 12: ప్రపంచ ఏనుగుల దినోత్సవం

పెద్ద జంతువు ఏనుగును సంరక్షించడానికి మరియు రక్షించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఆగష్టు 12 న దీనిని పాటిస్తారు. ఏనుగులకు సహాయం చేయడానికి ప్రపంచాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి ఇది మార్గం.

### ఆగస్ట్ 13 - అంతర్జాతీయ లెఫ్టాండర్స్ డే

ప్రతి సంవత్సరం ఆగష్టు 13న లెఫ్‌తాండర్స్ డేగా పాటిస్తారు. ఇది ఎడమచేతి వాటం వ్యక్తులు ఎదుర్కొనే సమస్యలు మరియు ఇబ్బందుల గురించి అవగాహన పెంచుతుంది.

### ఆగష్టు 13 - ప్రపంచ అవయవ దాన దినోత్సవం

అవయవ దానం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఆగష్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### ఆగస్ట్ 14 - యుమ్-ఎ-ఆజాది (పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం)

యుమ్-ఎ-ఆజాది లేదా పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏటా ఆగష్టు 14న జరుపుకుంటారు. ఈ రోజున పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందింది మరియు 1947లో బ్రిటిష్ పాలన ముగియడంతో సార్వభౌమాధికార దేశంగా ప్రకటించబడింది.

### ఆగష్టు 15 - జాతీయ సంతాప దినం (బంగ్లాదేశ్)

ఆగష్టు 15న బంగ్లాదేశ్‌లో జాతీయ సంతాప దినం పాటిస్తారు.

ఈ రోజున బంగ్లాదేశ్ మొదటి అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ అతని కుటుంబ సభ్యులతో సహా హత్య చేయబడ్డారు.

### ఆగస్టు 15 - భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం

ప్రతి సంవత్సరం ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈనాటికి భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందింది. 200 సంవత్సరాలకు పైగా బ్రిటీష్ వలసవాదం నుండి విముక్తి పొందిన కొత్త శకం ప్రారంభమైన కొత్త ప్రారంభం గురించి ఇది మనకు గుర్తు చేస్తుంది. స్వాతంత్ర్య దినోత్సవం భారతదేశంలో జాతీయ సెలవుదినం, మరియు గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలు మరియు పాఠశాలల్లో జెండా ఎగురవేత వేడుకలతో రోజు ప్రారంభమవుతుంది. భారత ప్రధాని ఢిల్లీలోని ఎర్రకోట ప్రాకారాల నుండి ప్రసంగిస్తారు మరియు ప్రధాన నగరాల్లో కవాతులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

### ఆగస్టు 19 - ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఫోటోగ్రఫీ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### ఆగస్టు 19 - ప్రపంచ మానవతా దినోత్సవం

మానవతా సేవలో తమ ప్రాణాలను పణంగా పెట్టే సహాయక కార్మికులకు నివాళులర్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఏటా ఆగస్టు 19న ప్రపంచ మానవతా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభంలో ఉన్న మహిళల కృషిని కూడా ఈ రోజు గౌరవిస్తుంది.

### ఆగస్టు 20 - ప్రపంచ దోమల దినోత్సవం

1897లో 'ఆడ దోమలు మనుషుల మధ్య మలేరియాను వ్యాపింపజేస్తాయని' బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని పాటిస్తారు.

### 20 ఆగస్టు -సద్భావనా దివస్

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 20న సామరస్య దినోత్సవం అని కూడా పిలువబడే సద్భావనా దివస్‌ని జరుపుకుంటారు. “సద్భావన” అనే పదాన్ని ఆంగ్లంలో సద్భావన మరియు బోనఫైడ్ అని అనువదిస్తుంది మరియు ఈ రోజు భారతదేశంలోని ప్రజలలో శాంతి, సామరస్యం మరియు ఐక్యత విలువలను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది.

మతపరమైన మరియు సామాజిక విభజనలను తొలగించడానికి చేసిన కృషికి పేరుగాంచిన రాజీవ్ గాంధీ, జాతీయ సమైక్యతకు మరియు దేశంలోని విభిన్న వర్గాల మధ్య సోదర భావాన్ని పెంపొందించడానికి ఆయన చేసిన కృషికి సద్భావనా దివస్‌లో గౌరవించబడ్డారు. ఈ రోజున, సహనం, అహింస మరియు మత సామరస్యం యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలు, సెమినార్లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సద్భావన దివస్ వైవిధ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, ఒకరి తేడాలను మరొకరు గౌరవించడం మరియు భారతదేశం యొక్క పురోగతి మరియు శ్రేయస్సు కోసం ఐక్యమైన మరియు సమగ్ర దేశంగా కలిసి పనిచేయడం యొక్క ప్రాముఖ్యత గురించి దేశానికి రిమైండర్‌గా పనిచేస్తుంది. ఇది ప్రజలను వారి పరస్పర చర్యలలో శాంతి మరియు సద్భావన విలువలను నిలబెట్టడానికి మరియు మరింత సామరస్యపూర్వకమైన మరియు సంఘటిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయమని ప్రోత్సహిస్తుంది.

### ఆగస్టు 20 - భారతీయ అక్షయ్ ఉర్జా దినోత్సవం

భారతదేశంలో పునరుత్పాదక శక్తి అభివృద్ధి గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 20న భారతీయ అక్షయ్ ఉర్జా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది 2004 నుండి జరుపుకుంటున్న ప్రచారం. ఈ రోజు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదినాన్ని స్మరించుకుంటుంది.

### ఆగస్టు 23 - బానిస వ్యాపారం మరియు దాని నిర్మూలన జ్ఞాపకార్థం అంతర్జాతీయ దినోత్సవం

అట్లాంటిక్ బానిస వ్యాపారం యొక్క విషాదం గురించి ప్రజలందరికీ జ్ఞాపకార్థం బానిస వ్యాపారం యొక్క విషాదాన్ని గుర్తు చేయడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 23 న ఈ రోజును జరుపుకుంటారు. ఇది బానిస వ్యాపారం యొక్క చారిత్రక కారణాలు మరియు పరిణామాల గురించి ఆలోచించే అవకాశాన్ని అందిస్తుంది.

### ఆగస్ట్ 23 - స్టాలినిజం మరియు నాజీయిజం బాధితుల కోసం యూరోపియన్ డే ఆఫ్ రిమెంబరెన్స్

ఈ రోజును ప్రతి సంవత్సరం ఆగస్టు 23న నిరంకుశ పాలనలో ప్రధానంగా కమ్యూనిజం, ఫాసిజం, నాజీయిజం మొదలైన వారి సంస్మరణ దినంగా పాటిస్తారు. కొన్ని దేశాల్లో దీనిని బ్లాక్ రిబ్బన్ డే అని కూడా అంటారు. ఈ రోజు “ఉగ్రవాదం, అసహనం మరియు అణచివేత” యొక్క తిరస్కరణను కూడా సూచిస్తుంది.

### ఆగస్టు 26 - మహిళా సమానత్వ దినోత్సవం

మహిళలకు ఓటు హక్కు కల్పించిన US రాజ్యాంగంలోని 19వ

సవరణను ఈ రోజు ఆమోదించింది. 1971లో US కాంగ్రెస్ ఆగస్టు 26ని మహిళా సమానత్వ దినోత్సవంగా అధికారికంగా గుర్తించింది.

### ఆగస్టు 26: అంతర్జాతీయ కుక్కల దినోత్సవం

ప్రతి సంవత్సరం రక్షించాల్సిన కుక్కల సంఖ్యను గుర్తించేందుకు ఆగస్టు 26న జరుపుకుంటారు.

### ఆగస్టు 29 - జాతీయ క్రీడా దినోత్సవం

ఫీల్డ్ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని రాష్ట్రీయ ఖేల్ దివస్ అని కూడా అంటారు.

### ఆగస్టు 30 - చిన్న పరిశ్రమల దినోత్సవం

చిన్న తరహా పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 30 న చిన్న పరిశ్రమల దినోత్సవం జరుపుకుంటారు.

### 31 ఆగస్టు- సంస్కృత దివస్

ప్రపంచ సంస్కృత దినోత్సవం, విశ్వ-సంస్కృత-దినం అని కూడా పిలుస్తారు, ఇది భాష గురించి ఉపన్యాసాలను పొందుపరిచే మరియు దాని పునరుద్ధరణ మరియు నిర్వహణను ప్రోత్సహించే లక్ష్యంతో సంస్కృతం యొక్క ప్రాచీన భారతీయ భాషపై దృష్టి సారించే వార్షిక కార్యక్రమం.

# వార్తల్లోని వ్యక్తులు

### సులభ్ బిందేశ్వర్ మృతి

సామాజిక కార్యకర్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (80) మంగళవారం ఢిల్లీలో మరణించారు. బిహార్ లోని వైశాలి జిల్లా రాంపుర్ బఘేల్లో జన్మించిన బిందేశ్వర్.. 1970లో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ను స్థాపించారు. పర్యావరణ పరిశుభ్రత, సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం వంటి అంశాల్లో ఈయన చేసిన కృషికి గాను పలు అవార్డులు అందుకున్నారు. 1991లో పద్మ భూషణ్ కూడా ఆయనను వరించింది. పాఠక్ మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సంతాపం ప్రకటించారు.

### ఎల్ఐసీ ఎండీగా దొరైస్వామి

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్గా ఆర్.దొరైస్వామి నియమితులయ్యారు. ప్రస్తుతం ముంబైలోని ఎల్ఐసీ సెంట్రల్ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఎండీగా వ్యవహరిస్తున్న ఇపే మినీ స్థానంలో ఆర్.దొరైస్వామి బాధ్యతలుఎ స్వీకరిస్తారు. 2023 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు లేదా, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన ఎండీగా కొనసాగుతారు.

### PFC తొలి మహిళా ఛైర్మన్ పర్మిందర్ చోప్రా

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా పర్మిందర్ చోప్రా. బాధ్యతలు స్వీకరించారు. ఈ సంస్థకు పూర్తిస్థాయి తొలి మహిళా చైర్మన్ చోప్రానే. 2020 జులై 1 నుంచి కంపెనీ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న ఈమె.. ఈ ఏడాది జూన్ 1 నుంచి సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ, ఇప్పుడు పూర్తి బాధ్యతలు స్వీకరించారు. పీఎఫ్సీని నడిపిస్తున్న తొలి మహిళ కూడా ఈమెనే. ఈ సంస్థ లాభాలను పెంచి మహారత్న హోదా తీసుకురావడంలో పర్మిందర్ చోప్రా ప్రధానపాత్ర పోషించారు.

### ఆరోగ్యశ్రీ ట్రస్టు ఛైర్మన్గా సుధాకర్రావు

ఆరోగ్యశ్రీ ట్రస్టు ఛైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే ఆచార్య ఎన్. సుధాకర్రావును నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సుధాకర్రావు ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు.

### IIHFW కొత్త ఛైర్పర్సన్ గా మధుశేఖర్

హైదరాబాద్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (IIHFW) కొత్త ఛైర్ పర్సన్ గా మధుశేఖర్ బద్దంని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

### ప్రముఖ అణు భౌతిక శాస్త్రవేత్త బికాష్ సిన్హా కన్నుమూత

ప్రముఖ అణు భౌతిక శాస్త్రవేత్త బికాష్ సిన్హా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతూ 78 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఆయన 2001లో పద్మశ్రీ, 2010లో పద్మభూషణ్ అవార్డులు అందుకున్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ అండ్ వేరియబుల్ ఎనర్జీ సైక్లోట్రాన్ సెంటర్ కు డైరెక్టర్ గా పనిచేశారు. జెనీవాలోని యురోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ ప్రయోగాల్లో తొలిసారి భారత బృందానికి నాయకత్వం వహించారు.

### ఫోర్బ్స్ మిలినియర్ల జాబితాలో తెలుగు వ్యక్తి

తాజాగా ఫోర్బ్స్... ఇండియాలోని మిలినియర్ల జాబితా విడుదల చేసింది. ఇందులో దివిస్ ల్యాబ్స్ అధినేత మురళీ దివి చోటు సంపాదించారు. భారతదేశంలోని ధనికుల్లో 6.45 బిలియన్ డాలర్ల నెట్ వర్త్ 25వ స్థానంలో నిలిచారు. మురళీ 1951 మార్చి 17న కృష్ణా జిల్లాలోని మంతేనా గ్రామంలో జన్మించారు.

### బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా

కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బొంబాయి హైకోర్టు నాగ్పూర్ ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ దేవ్ శుక్రవారం ప్రకటించారు. కోర్టు గదిలోనే ఆయన ఈ ప్రకటన చేయడంతో న్యాయవాదులు, ఇతర సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు. అయితే, తనను బదిలీ చేస్తున్నారన్న సమాచారంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని న్యాయమూర్తి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.

### వాగ్నర్ ఆర్మీ చీఫ్ ప్రిగోజిన్ మృతి

రష్యా అధ్యక్షుడు పుతిన్ పై తిరుగుబాటు చేసిన వాగ్నర్ ఆర్మీ చీఫ్ ప్రిగోజిన్ మృతి చెందారు. ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం రష్యా రాజధాని మాస్కోకు ఉత్తరంగా వెళుతుండగా

కూలిపోయింది. అయితే, ప్రిగోజిన్ మృతిపై రష్యా అధ్యక్షుడు స్పందించారు. అతని మృతికి సంతాపం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రిగోజిన్ మృతిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా స్పందించారు. ఈ విమాన ప్రమాదానికి ఉక్రెయిన్ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రమాదం జరగడానికి ఎవరు కారణమో అందరికీ తెలుసు అంటూ పుతిన్ ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## ప్రముఖ గణిత శాస్త్రవేత్త C.R.రావు మృతి

ఇంటర్నేషనల్ ప్రైజ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2023 అవార్డు గ్రహీత కల్యంపూడి రాధాకృష్ణ(102) మరణించారు. 1920 సెప్టెంబర్ 10న జన్మించిన సి.ఆర్.రావ్ 2023 ఆగస్టు 22న అనారోగ్యంతో మరణించారు. ఈయన 9 దేశాల నుంచి 39 డాక్టరేట్లు అందుకోవడం విశేషం. 477 పరిశోధన పత్రాలు సమర్పించడంతో పాటు 15 పుస్తకాలు రాశారు. 1968లో ఆయనను భారత ప్రభుత్వం పద్మ భూషణ్, 2001లో పద్మ విభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. 2002లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ నుంచి రావు నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారం అందుకున్నారు.

## ఎన్నికల సంఘం ప్రచారకర్తగా సచిన్

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ని భారత ఎన్నికల సంఘం ప్రచారానికి నేషనల్ ఐకాన్ గా నియమించింది. ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి.. పెద్ద ఎత్తున ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా చేయడంలో భాగంగా సచిన్ తో ఎన్నికల సంఘం ఈ ఒప్పందం చేసుకుంది. 2019 లోక్ సభ ఎన్నికల్లో ధోనీ, ఆమీర్ ఖాన్, మేరీకోమ్ నేషనల్ ఐకాన్ గా వ్యవహరించారు.

## NGT ఛైర్పర్సన్ శ్రీవాస్తవ

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ఛైర్పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ నియమితులయ్యారు. ఈయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీవాస్తవ గతంలో కోల్ కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ ఆదర్శ్ కుమార్ గోయల్ పదవీ విరమణ అనంతరం గత నెల 6న జస్టిస్ షియో కుమార్ సింగ్ తాత్కాలిక ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.

## UIDAI తాత్కాలిక ఛైర్పర్సన్ నీలాకాంత్ మిశ్రా

ఆధార్కార్డును జారీ చేసే UIDAIకి తాత్కాలిక ఛైర్పర్సన్ గా ఈ నెల 21న నీలాకాంత్ మిశ్రాను నియమించారు. ఆయన దీని కంటే ముందు యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనమిస్ట్ గా పని చేశారు.

## యథాతథంగా కీలక వడ్డీరేట్లు

కీలక రేట్లను ఆర్బీఐ యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. గత జూన్ సమావేశంలోనూ రెపోరేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5 శాతంగా కొనసాగించారు. వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం వరుసగా ఇది మూడోసారి.

## రిషీ సునాక్ కేబినెట్లో మరో భారత సంతతి మహిళ

రిషీ సునాక్ నేతృత్వంలోని బ్రిటన్ కేబినెట్లో మరో భారత సంతతి మహిళ చేరారు. గోవా మూలాలున్న 38 ఏళ్ల క్లెయిర్ కౌటినో ను ఇంధనశాఖ మంత్రిగా ప్రధాని రిషి సునాక్ నియమించారు. ప్రస్తుతం ఇంధనశాఖ మంత్రిగా ఉన్న గ్రాంట్ షాప్స్ రక్షణ మంత్రిగా పదోన్నతి పొందారు. బ్రిటన్లో జన్మించిన కౌటినో ఆక్స్ఫర్డ్లో గణితం, ఫిలాసఫీలో మాస్టర్స్ చేశారు. ఈస్ట్ సర్రే నుంచి పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు సునాక్ కేబినెట్లో పిన్న వయస్కురాలైన మంత్రిగా నియమితురాలయ్యారు. గతంలో బ్రిటన్ ట్రెజరీ విభాగానికి ప్రత్యేక సలహాదారుగా, సునాక్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు సహాయకురాలిగా, ఖజానాకు ఛాన్సెలర్గా కౌటినో పని చేశారు.

## మద్రాస్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా శ్రీశ్రీ కుమార్తె

మద్రాసు హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా సుప్రీంకోర్టు కొలీజియం ఐదుగురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫారసు చేసింది. వారిలో మహా కవి శ్రీశ్రీ కుమార్తె జస్టిస్ నిడుమోలు మాలా, జస్టిస్ ఏఏ నక్కీరన్, జస్టిస్ ఎస్ సౌందర్, జస్టిస్ సుందరమోహన్, జస్టిస్ కె కుమరేష్బాబు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం మద్రాస్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా ఉన్నారు. శ్రీశ్రీ కుమార్తె నిడుమోలు మాలా గత ఏడాది మార్చిలో మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అదేవిధంగా అనంత్ రామనాథ్ హెగ్డే, కన్నన్కుజియిల్ శ్రీధరన్ హేమలేఖ పేర్లను కొలీజియం కర్ణాటక హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా రికమెండ్ చేసింది.

## రైల్వే బోర్డు తొలి మహిళా ఛైర్పర్సన్గా జయ

రైల్వే బోర్డు సీఈవో, ఛైర్పర్సన్గా జయా వర్మ సిన్హా నియమితులయ్యారు. 105 ఏండ్ల రైల్వే శాఖ చరిత్రలో ఈ

బాధ్యత లు చేపట్టనున్న తొలి మహిళ జయా వర్మ సిన్హానే కావడం విశేషం. సెప్టెంబర్ 1 నుంచి 2024 ఆగస్టు 31వరకు లేదా తదుపరి ఆదేశా లు వచ్చే వరకు ఆమె పదవిలో కొనసాగుతా రు. అలహాబాద్ వర్సిటీలో చదివిన జయా వర్మ సిన్హా. 1988లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్(ఐఆర్టీసీ)లో చేరారు. ఉత్తర, సౌత్ ఈస్టర్న్, తూర్పు రైల్వే జోన్‌లలో పనిచేశారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని భారత హైకమిషన్‌లో రైల్వే సలహాదారుగా నాలుగేండ్లు డ్యూటీ చేశారు. కోల్‌కతా, ఢాకాలను కలిపే రైలు సర్వీస్ మైత్రీ ఎక్స్‌ప్రెస్ ఏర్పాటులో ఆమె కీలక పాత్ర పోషించారు. జూన్?లో ఒడిశా రైలు ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని వివరించడం ద్వారా జయా వర్మ సిన్హా మీడియాలో కనిపించారు. నిజానికి ఆమె అక్టోబర్ 1న పదవీ విరమణ చేయాల్సి ఉంది.

## బీడీఎల్ డైరెక్టర్‌గా పీవీ రాజారామ్

రక్షణ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) డైరెక్టర్ (ప్రొడక్షన్)గా పీవీ రాజారామ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజారామ్‌కు పృథ్వీ, ఆకాశ్, మధ్యశ్రేణి (సర్ఫేస్ టు ఎయిర్) క్షిపణుల తయారీలో వివిధ హోదాల్లో 34 ఏళ్ల అనుభవం ఉంది. ఉస్మానియా వర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన ఆయన గతంలో హైదరాబాద్ బీడీఎల్ కంచన్‌బాగ్ యూనిట్ ఈడీగా, అధిపతిగా పనిచేశారు.

# అవార్డులు

## ప్రధాని మోదీకి గ్రీస్ అత్యున్నత పురస్కారం

భారత ప్రధాని మోదీ ఇటీవల గ్రీస్ పర్యటనకు వెళ్లారు. 40ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని గ్రీస్ వెళ్లడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా గ్రీస్ అధ్యక్షురాలు కాటెరినా ఎన్ సకెల్లారోపౌలౌ మోదీకి 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్'ను ప్రదానం చేశారు. ఈ అవార్డు గ్రీస్ దేశంలో రెండో అత్యున్నత పురస్కారం.

## జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప: ది రైజ్లో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ నటి అవార్డును ఈసారి ఇద్దరు పంచుకున్నారు. అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మిమి)లకు దక్కాయి. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్ కు, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు ప్రకటించారు. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్ములు వివిధ విభాగాల్లో ఈసారి జాతీయ అవార్డుల కోసం స్క్రూటినీకి వచ్చినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఉత్తమ చిత్ర విమర్శకుడు కేటగిరిలో పురుషోత్తమచార్యులు (తెలుగు)కు అవార్డు దక్కింది.

2021 సంవత్సరానికి గానూ ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' ఎంపికైంది. ఇక ఉత్తమ హిందీ చిత్రంగా సర్దార్ ఉ ధ్దమ్, ఉత్తమ గుజరాతీ చిత్రం 'ఛల్లో షో' (భారత్ నుంచి అధికారికంగా ఆస్కార్కు వెళ్లింది), ఉత్తమ కన్నడ చిత్రంగా '777 చార్లీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా 'హెూమ్' ఎంపికయ్యాయి. హిందీ నుంచి 'గంగూబాయి కాఠియావాడి', తెలుగు నుంచి 'పుష్ప', 'ఆర్ఆర్ఆర్ అత్యధిక కేటగిరిల్లో అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఉత్తమ నటుడు సహా, ఉత్తమ డ్యాన్స్ కొరియోగ్రఫీ (ప్రేమ్ రక్షిత్), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ (కింగ్ సాలమన్– ఆర్ఆర్ఆర్), ఉత్తమ గేయ రచయిత (చంద్రబోస్ – కొండపొలం), ఉత్తమ నేపథ్య గాయకుడు (కాల భైరవ– కొమురం భీముడో), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవిశ్రీ ప్రసాద్– పాటలు), ఉత్తమ సంగీత దర్శకుడు (ఎం.ఎం.కీరవాణి– నేపథ్యం) అవార్డులు దక్కించుకున్నారు.

**జాతీయ అవార్డుల విజేతలు వీరే**

- ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప: ది రైజ్)
- ఉత్తమ నటి: అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మిమీ)
- ఉత్తమ చిత్రం: రాకెట్రీ: ది నంబీ ఎఫెక్ట్ (హిందీ)
- ఉత్తమ దర్శకుడు: నిఖిల్ మహాజన్ (గోదావరి – మరాఠీ)
- ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కశ్మీర్ ఫైల్స్–హిందీ)
- ఉత్తమ సహాయ నటుడు: పంకజ్ త్రిపాఠి (మిమి–హిందీ)
- ఉత్తమ యాక్షన్ డైరక్షన్: కింగ్ సాలమన్ (ఆర్ఆర్ఆర్)
- ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్ (ఆర్ఆర్ఆర్)
- ఉత్తమ గీత రచన: చంద్రబోస్ (కొండపొలం)
- ఉత్తమ స్క్రీన్ప్లే : నాయట్టు (మలయాళం)
- ఉత్తమ సంభాషణలు, అడాప్టెడ్: సంజయ్ లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి– హిందీ)
- ఉత్తమ సినిమాటోగ్రఫీ: సర్దార్ ఉద్దమ్ (అవిక్ ముఖోపాధ్యాయ)
- ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయఘోషల్ (ఇరివిన్ నిజాల్ – మాయావా ఛాయావా)
- ఉత్తమ నేపథ్య గాయకుడు: కాల భైరవ (ఆర్ఆర్ఆర్– కొమురం భీముడో)
- ఉత్తమ బాల నటుడు: భావిన్ రబారి (ఛల్లో షో గుజరాతీ)
- ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం :ఆర్ఆర్ఆర్ (రాజమౌళి)
- ఉత్తమ సంగీతం (పాటలు): దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప)
- ఉత్తమ సంగీతం(నేపథ్య): కీరవాణి (ఆర్ఆర్ఆర్)
- ఉత్తమ మేకప్: ప్రీతిశీల్ సింగ్ డిసౌజా (గంగూబాయి కాఠియావాడి)
- ఉత్తమ కాస్ట్యూమ్స్: వీర్ కపూర్ (సర్దార్ ఉద్దమ్)
- ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: సర్దార్ ఉద్దమ్ (దిమిత్రి మలిచ్, మన్సి ధ్రువ్ మెహతా)
- ఉత్తమ ఎడిటింగ్: సంజయ్ లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి)
- ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస మోహన్ (ఆర్ఆర్ఆర్)
- ఉత్తమ ఆడియోగ్రఫీ (సౌండ్ డిజైనింగ్): అనీష్ బసు (ఛైవిట్టు–మలమాళం)

▶ ఉత్తమ ఆడియోగ్రఫీ (రీరికార్డింగ్): సినోయ్ జోసెఫ్ (ఝిల్లి డిస్కర్డ్స్– బెంగాలీ)

## దిలీప్ రెడ్డికి.. దేవులపల్లి రామానుజరావు పురస్కారం

2023 సంవత్సరానికి గాను డాక్టర్ దేవులపల్లి రామానుజరావు పురస్కారాన్ని ప్రముఖ పాత్రికేయుడు దిలీప్ రెడ్డికి అందచేయాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. మెదక్ జిల్లాకు చెందిన దిలీప్ రెడ్డి తెలుగు దినపత్రికల్లో, సమాచార హక్కు చట్టం కమిషనర్, పర్యావరణవేత్తగా వివిధ సేవలు అందించినందుకు ఈ పురస్కారాన్ని అందించనున్నారు. డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో ఈ నెల 25వ తేదీన జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. శాలువా, జ్ఞాపికతో పాటు రూ.25 వేల నగదుతో డాక్టర్ కేవీ రమణాచారి ఈ పురస్కారాన్ని అందజేస్తారు.

## రతన్ టాటాకు 'ఉద్యోగరత్న' అవార్డు

ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటాను 'ఉద్యోగరత్న అవార్డు వరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. తొలి అవార్డును రతన్ టాటాకు శనివారం మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే ప్రదానం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో రతన్ టాటా చేసిన కృషికి గానూ.. ఈ అవార్డును ప్రకటించారు.

## ఇండో అమెరికన్ ఆర్థికవేత్త రాజ్చెట్టికి అరుదైన అవార్డు

ప్రముఖ ఇండో అమెరికన్ ఆర్థికవేత్త రాజ్చెట్టిని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయం జార్జ్ లెడ్లీ అవార్డు వరించింది. అదే యూనివర్సిటీలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్గా పనిచేస్తున్న రాజ్ చెట్టి ఆర్థిక అసమానతలపై అధ్యయనం చేస్తున్న ఆర్థికవేత్తల బృందానికి డైరెక్టర్గా ఉన్నారు. విజ్ఞానశాస్త్రానికి, మానవాళికి గొప్ప సేవలు అందించిన హార్వర్డ్ కమ్యూనిటీ సభ్యులకు ప్రతి రెండేళ్లకు ఓసారి ఈ అవార్డులు అందజేస్తారు.

## 954మంది పోలీసులకు పతకాలు

విధినిర్వహణలో చూపిన శౌర్యం, చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 954 మంది పోలీసులకు అత్యుత్తమ పతకాలను అందించనున్నారు. 77వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14న ఆ జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 95 పోలీసులకు ఈ పతకాలు అందించనున్నారు. అందులో 229 పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 82 రాష్ట్రపతి విశిష్ఠ పతకాలు, 642 పోలీస్ విశిష్ఠ సేవా పతకాలు ఉన్నాయి.

## శాంత తౌటంకు వరల్డ్ ఇన్నొవేషన్ అవార్డు

తెలంగాణ స్టేట్ ఇన్నొవేషన్ సెల్ (టీఎస్ఐసీ) చీఫ్ ఇన్నొవేషన్ ఆఫీసర్ శాంత తౌటంకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నందుకు వరల్డ్ ఇన్నొవేషన్ అవార్డు వరించింది. మాస్కోలో జరుగుతున్న మూడురోజుల బ్రిక్స్ ఇన్నొవేషన్ ఫోరం సదస్సులో ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఆవిష్కరణలతో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది. ఆమెతోపాటు బ్రెజిల్లోని సౌపాలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఫర్నాండో పదుల నోవాయిస్, ఒమాన్ ఉన్నతవిద్య, పరిశోధన మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ సైఫ్ అల్ హిదాబీ ఈ పురస్కారాలను అందుకున్నారు.

## ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలో శ్రీనివాసరావుకు పురస్కారం

ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి ఆధ్వర్యంలో టీఐటీఏ అధ్యక్షుడు సందీప్ మక్తాల అధ్యక్షతన సింగపూర్ లో నిర్వహించిన ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలో సామాజిక రంగ విభాగంలో తెలంగాణ నుంచి ఈవీ శ్రీనివాస రావుకు సామాజిక సేవ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఐటీ, ఇతర రంగాల్లో పలువురు ప్రముఖులకు అవార్డు ప్రదానం చేశారు.దాదాపు 80కి పైగా దేశాల నుంచి తెలుగు ఐటీ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డికి.. దేవులపల్లి రామానుజరావు పురస్కారం

సీనియర్ జర్నలిస్ట్ ఆర్.దిలీప్ రెడ్డికి డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు – 2023 పురస్కారం . దిలీప్ రెడ్డి.. ప్రముఖ తెలుగు దినపత్రికల్లో వివిధ హోదాల్లో పని చేశారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కమిషనర్?గా, పర్యావరణవేత్తగా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 10:30 గంటలకు పరిషత్?లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళా మందిరంలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రదానం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి చేతుల మీదుగా అవార్డుతో పాటు రూ.25 వేల నగదు, శాలువా, జ్ఞాపికతో సత్కరిస్తామని పేర్కొన్నారు.

## ఓరుగల్లు టీచర్కు అమెరికా ఫుల్ బ్రైట్ పురస్కారం

ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ కోలా రవీందర్ అరుదైన ఘనత సాధించారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఇంగ్లిష్ టీచర్ గా పని చేస్తున్న రవీందర్, అమెరికా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వ హించే ఫుల్ బ్రైట్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఫుల్ బ్రైట్ డిస్టింగ్విష్డ్ అవార్డ్ ఫర్ ఇంటర్నేషనల్ టీచర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్.డి.ఎ.ఐ) అనేది యూఎస్ డిపార్ట్?మెంట్? ఆఫ్ స్టేట్ బ్యూరో ఆఫ్

ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్, ఐఆర్ఎక్స్ కలిసి స్పాన్సర్ చేసే ప్రోగ్రామ్. అంతర్జాతీయంగా విద్యావేత్తల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. ఇందులో సౌతిండియా నుంచి ఎన్నికైన ఒకే ఒక్క టీచర్ డాక్టర్ కోలా రవీందర్.

**ఎంపీ సంతోష్ పుస్తకాన్ని ఆవిష్కరించిన రామ్‌చరణ్**

సంతోష్ కుమార్ తీసిన ఫొటోలతో రూపొందిన 'వింగ్స్ ఆఫ్ ఫ్యాషన్' అనే పుస్తకా న్ని రామ్‌చరణ్ ఆవిష్కరించారు. జీవుల పట్ల కరుణ, జాలి, ప్రేమను కలిగి ఉండి వాటితో నిరంతర సహవాసం చేస్తే తప్ప వాటి తత్వాన్ని అర్థం చేసుకోలేమని రామ్‌చరణ్ తెలిపారు.

# క్రీడలు

## ప్రపంచ జూనియర్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో భారతికి స్వర్ణ పతకాలు

ప్రపంచ జూనియర్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో భారత్ రెండు స్వర్ణ పతకాలు సాధించింది. బుధవారం జరిగిన పురుషుల 61 కిలోల ఫైనల్లో మోహిత్ 9–8తో రష్యా రెజ్లర్ అఖ్మదునినోవన్ను చిత్తు చేసి స్వర్ణం గెలిచాడు. తద్వారా 2019లో దీపక్ పూనియా తర్వాత జూనియర్ ప్రపంచ టోర్నీలో చాంపియన్ గా నిలిచిన భారత రెజ్లర్ మోహిత్ రికార్డు సృష్టించాడు. ఓవరాల్గా ఈ టైటిల్ నెగ్గిన నాలుగో భారత రెజ్లర్ గా ఘనత వహించాడు. ఇదిలా ఉంటే.. గురువారం మహిళల 76 కేజీల విభాగం ఫైనల్లో 5–0తో జర్మనీకి చెందిన లౌరా సెలైప్పై భారత రెజ్లర్ ప్రియ విజయం సాధించింది.

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

ఆసియా ఛాంపియన్ షిప్ 2023 హాకీ విజేతగా ఇండియా నిలిచింది. ఈ నెల 12న చెన్నై వేదికగా హోరాహోరీగా సాగిన ఫైనల్లో మలేసియాతో తలపడ్డ భారత్ 4–3 తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసి గెలిచింది. ఇప్పటికి అయిదుసార్లు ఆసియా ఛాంపియన్షిప్ లో పోటీ చేసిన ఇండియా... నాలుగుసార్లు గెలిచింది.

## ద్యుతీ చంద్ పై నాలుగేళ్ల నిషేధం

దేశంలోనే అత్యుత్తమ స్ప్రింటర్ గా పేరు తెచ్చుకున్న ప్రముఖ అథ్లెట్ ద్యుతీ చంద్ పై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నాలుగేళ్ల నిషేధం విధించింది. గతేడాది డిసెంబర్ లో నిర్వహించిన డోపింగ్ టెస్టులో ఆమె ఫెయిలైంది. కాగా.. ఈ నాలుగేళ్ల నిషేధం ఈ ఏడాది జనవరి 3 నుంచే అమల్లోకి వచ్చిందని ఏజెన్సీ వెల్లడించింది. నాడా తనపై విధించిన నాలుగేళ్ల నిషేధాన్ని ద్యుతి చంద్ సవాల్ చేయనుంది.

## రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న బెన్ స్టోక్స్

2019 వన్డే ప్రపంచకప్ ను ఇంగ్లండ్ గెలవడంలో కీలకపాత్ర పోషించిన బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్నాడు. ఇంగ్లాండ్ జట్టు టెస్టు కెప్టెన్గా కొనసాగుతున్న స్టోక్స్ గతేడాది వన్డేలకు గుడ్ బై చెప్పాడు. భారత్ త్వరలో జరగబోయే వన్డే ప్రపంచకప్ లో ఇంగ్లాండ్ తరపున ఆడేందుకే స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. స్టోక్స్ ఇప్పటివరకూ 105 వన్డేల్లో 2924 పరుగులు, 74 వికెట్లు సాధించాడు.

## ప్రపంచ అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడిగా సుమరివాలా

ప్రపంచ అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడిగా భారతికి చెందిన ఆదిల్ సుమరివాలా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం భారత అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్యకు ఉన్న నలుగురు ఉపాధ్యక్షుల్లో ఒకరిగా సుమరివాలా సేవలందించనున్నారు. 100 మీటర్ల అథ్లెట్గా ఒలింపిక్స్ లో పాల్గొన్న సుమరివాలా.. 2015 నుంచి డబ్ల్యూఏ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. కాగా.. సెబాస్టియన్ కో ప్రపంచ అథ్లెటిక్స్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యాడు.

## మళ్లీ వన్డే కెప్టెన్ గా షకిబ్ అల్ హసన్

బంగ్లాదేశ్ క్రికెట్ ఆల్రౌండర్ షకిబ్ అల్ హసన్ ఆ దేశ వన్డే జట్టు కెప్టెన్గా మళ్ళీ నియమితుడయ్యాడు. ఇప్పటికే టెస్టు, టీ20ల్లో జట్టుకు షకిక్ సారథ్యం వహిస్తున్నాడు. ఈ ఏడాది ఆసియా కప్, ప్రపంచకప్ లోనూ వన్డేల్లో బంగ్లాకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికి, తిరిగి నిర్ణయాన్ని మార్చుకున్న తమీమ్ ఇక్బాల్ వన్డే సారథ్య బాధ్యతల నుంచి వైదొలగడంతో ఆ కెప్టెన్సీ బాధ్యతలు షకిబ్ తీసుకోనున్నాడు.

## 'బాయ్' ఎక్సెన్స్ సెంటర్ కోచ్గా ముల్యో హండోయో

నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ హెడ్ కోచ్ గా ఇండోనేషియాకు చెందిన ముల్యో హండోయోను భారత బ్యాడ్మింటన్ సంఘం(బాయ్) నియమించింది. హైదరాబాద్ లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో కిదాంబి శ్రీకాంత్, సాయిప్రణీత్, గురుసాయిదత్ తదితరుల ప్రతిభకు మెరుగులు దిద్ది... చైనా షట్లర్లకు ఎదురునిలిచే నైపుణ్యాన్ని ముల్యోనే నేర్పారు. ఆయన కోచింగ్ హయాంలోనే శ్రీకాంత్ ప్రపంచ నంబర్ వన్ ఎదిగాడు. అలాగే మరో ఇద్దరు విదేశీ కోచ్లను కూడా ఎన్సీఈకి నియమించారు.

